ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74062

ఉదయం ★ ★

Dept. of Information and Public Relation, Hyd. A. P.
Regd: A-394

ఆంధ్ర భూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28_00	రు. 23_00
అర్ధ సంవత్సరానికి	రు. 15_00	రు. 12_00
మూడు నెలలకు	రు. 8_00	రు. 6_00
నెలకు	రు. 2_85	రు. 2_25

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 18	4_00
100 అం 12 నెలలు	,,	3_00
కంపెనీలు. టెండరు. కోర్టు నోటీసులు	,,	6_00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4_00

110207

సంపుటి: 2 సంచిక: 36 ★ సికిందరాబాద్, 7-11-1961 మంగళవారం ★ 4 పేజీలు: 7 నయాపైసలు

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులు మంజూరయిన పథకాలు కావు

అణ్వాస్త్ర పరీక్షల నిలుపుదల ఒడంబడికను రష్యా భంగం చేసింది

విలేకరుల టెలివిజన్ గోష్ఠిలో భారత ప్రధాని స్పష్టీకరణ

మారణాస్త్ర నిషేధ చర్చలలో చైనాను కూడా చేర్చాలని ప్రకటన

న్యూయార్క్, నవంబరు 6

ఎలాంటి కంట్రోళ్లు షరతులు లేకుండా అణ్వస్త్ర పరీక్షలను కొంత కాలంపాటు నిషేధించాలని భారత ప్రధాని నెహ్రూ నేడిక్కడ స్పష్టపరిచారు. భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గత రాత్రి అమెరికా చేరుకున్నారు.

లండన్‌నుంచి ప్రధాని నెహ్రూ వస్తున్న విమానం (ఎస్.ఎ.ఎ. కాలమానం ప్రకారం రాత్రి గం. 7.38 లకు ఐడిల్‌వైల్డ్ విమానాశ్రయంలో దిగింది.

ఎమితో భారతరాయబారి శ్రీ ఆర్. కె. నెహ్రూ అమెరికా ప్రధాన ప్రోటోకాల్ ఆఫీసర్ జె. లేడ్యూక్. న్యూయార్క్ పౌరసంబంధాల కమిషనర్ చార్లస్ పాటర్సన్ ప్రభృతులు 600 మంది భారత ప్రధానికి విమానాశ్రయంవద్ద స్వాగతం పలికారు. శ్రీ నెహ్రూ 12 రోజుల అమెరికా పర్యటనకు [illegible] పరీక్షలు పునర్ద్దరణపై అమెరికా [illegible] రెంటినీ ఒకటిగానే పరిగణిస్తూ ఇదివరకే పేర్కొన్నట్లే భారత ప్రధాని అంటారు. అణ్వస్త్ర పరీక్షల విషయమై కృష్ణ మీనన్ ప్రకటనలో అలాంటి ధ్వనేమీ లేదనీ టెలివిజన్ ఇంటర్‌వ్యూలో శ్రీ నెహ్రూ స్పష్టపరిచారు.

న్యూయార్క్ రావటంతోనే న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ కంపెనీవారు యీ వర్తకా విలేకరుల టెలివిజన్ గోష్ఠి నేర్పాటు చేశారు.

ఈ గోష్ఠిలో పాల్గొన్న పలువురు విలేకరులు వర్తకసంపాదకీయాలను, కృష్ణ మీనన్ ప్రకటనలను పురస్కరించుకొని అణ్వస్త్రాలు రష్యాయెడ కమ్యూనిజం మీద వరుస దైవారి అవలంబిస్తున్నట్లు భావించి అనేక ప్రశ్నలు వేశారు. నాటన్నిటికీ సమాధానంగా. ధృఢ చిత్తంతో వివరాలు జవాబు చెప్పారు.

అణ్వస్త్ర పరీక్షలపై అమెరికాలోవున్న "హారిటోరియం"ను రష్యామే ముందు ఉల్లంఘించిందని శ్రీ నెహ్రూ స్పష్టంచేశారు. అణ్వస్త్రాలు ఉపయోగించి మారణాస్త్ర పరీక్షలు జరపటం ప్రపంచ ప్రజలకు అంత క్షేమకరమైనదిగా తాను భావించటం లేదని ఆయన అన్నారు.

మారటోరియం కాలంలో కూడా విరామం తర అణుశక్తి, తటస్థీ, అణుమాయుధీ

(మిగతా 4వ పేజీలో)

అణ్వాస్త్రాల సమస్యపై పశ్చిమదేశాల తీర్మానం

వ్యతిరేకంగా ఓటు చేయనున్నట్లు రష్యా ప్రకటన

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 6

అణ్వస్త్ర పరీక్షల నిషేధం సమస్యపై జనవరిలో జెనీవా చర్చలను తిరిగి ప్రారంభించ వలసిందిగా గ్రేట్ బ్రిటన్, అమెరికా రష్యాలకు విజ్ఞప్తి చేయాలని కోరుతూ, ప్రవేశపెట్టబడిన అంగ్లో అమెరికన్ తీర్మానానికి ప్రతికూలంగా ఓటు చేయనున్నట్లు సమితి రాజకీయ సంఘం సమావేశంలో సోవియట్ ప్రతినిధి నెమ్మో నిసాన్ ప్రకటించి నేడిక్కడ వ్యక్తపరిచారు.

యుద్ధాలను గురించి మాట్లాడటం తేలికే

అధ్యక్షుడు కెన్నెడీ భావం

వాషింగ్టన్, నవంబరు 6

యుద్ధాలను గురించి మాట్లాడడం తేలికే గాని, యుద్ధాలలో పోరాడడం మాత్రం కష్టం అని అధ్యక్షుడు కెన్నెడీ ఒక టెక్సాస్ వార్తా సంస్థ యజమానితో మాట్లాడుతూ అన్నారు.

రష్యాచే మరో అణ్వస్త్ర పరీక్ష

స్టాక్‌హోం, నవంబరు 6

రష్యా నేడు మరో అణ్వస్త్రాన్ని ప్రయోగించిందని ఉత్పల పరిశోధనా కేంద్రంలో నమోదు చేశారు.

ప్రణాళికా సంఘంతో రాష్ట్రప్రభుత్వం చర్చలు

నవంబరు 15 నుంచీ ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబరు 6

రాష్ట్ర ప్రభుత్వాలు-ప్రణాళికా సంఘం, కేంద్రప్రభుత్వం-ప్రణాళికా సంఘం మధ్య 1962-63 వార్షిక ప్రణాళికపై జరిగే సంభాషణలకు అత్యంత ప్రాముఖ్యం ఉండగలదని తెలుస్తున్నది.

రాబోయే ఆర్థిక సంవత్సరంలో అనుసరించనున్న కార్యక్రమంపై ప్రణాళిక సంఘంతో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్చిస్తున్నది.

నవంబరు 15 నుంచీ రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చలు ప్రారంభమవుతాయి. రాబోయే సంవత్సరానికి తమ ప్రణాళికలను తెలియ చేయవలసిందిగా కేంద్ర మంత్రిత్వశాఖలను కోరాయి. ఈ ప్రతిపాదనలు అందిగానే వాటిని పరిశీలించి, చర్చించి వీటిపై తుది నిర్ణయం చేస్తారు.

ఇదివరకు ప్రణాళిక కాలంలో యీ చర్చలకు అంత ప్రాముఖ్యం లేదు కాని యీ ప్రణాళికలో భౌతిక లక్ష్యాలకు విశేష ప్రాముఖ్యాన్ని ఇస్తున్నారు.

బెర్లిన్ సరిహద్దు వద్ద బాష్పవాయు బాంబులతో పోరాటం

బెర్లిన్, నవంబర్ 6

తూర్పు వర్గం బెర్లిన్ పోలీసులు నేడు కొంతసేపు బాష్పవాయు బాంబులతో ద్వంద్వయుద్ధం జరిపారు. బెర్లిన్ సరిహద్దు వద్ద ఇరువైపులా బాష్పవాయు బాంబులను విసరుకోవటం జరిగినప్పటికీ నేటి సంఘటన వాటన్నిటిని మించినది. సమారు 144 బాష్పవాయు బాంబులను వారు పరస్పరం విసరుకొన్నారట.

పశ్చిమ బెర్లిన్ సరిహద్దుకు తూర్పు వైపున మళ్లీ తీగలను తొలగిస్తున్న కార్మికులపై రూపు, బెర్లిన్ పోలీసులు బాష్పవాయు బాంబులను ప్రయోగించారు. పరిస్థితి గా ఒక్కసారి పోలీసులు కూడా బాష్పవాయు బాంబులను విసరారు ఎవరూ గాయపడలేదు

(రాయిటర్)

గ్రీస్‌లో తుపాను ప్రమాదం; 18 మంది మరణం

ఏథెన్స్, నవంబరు 6

గ్రీస్‌దేశంలో నేడు సంభవించిన పెద్ద తుపానులో కనీసం 18 మంది అయినా మరణించి ఉండవచ్చునని పోలీసు అధికారులు తెలియజేస్తున్నారు. వరదల నిజం పరిణామాలనూ దేశంలో అత్యంత పరిస్థితి ఏర్పడినట్లుగా ప్రకటించారు. వైమానిక దళాలు సహాయ కార్యక్రమాలు చేస్తున్నాయి.

(రాయిటర్)

విలేకరుల గోష్ఠిలో శ్రీ గుల్జారీ ప్రకటన

రాష్ట్రంలో పర్యటన ముగించుకొని నదీజలాల సంఘం ఢిల్లీకి పయనం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 6

కేంద్ర ప్రభుత్వం ఆదేశించినట్లుగా ఈ మాసాంతంలోగా తాము నివేదికను సమర్పించ గలిగేదీ, లేనిదీ స్పష్టంగా ఇప్పుడే చెప్పజాలనని కృష్ణా గోదావరి నదీజలాల సంఘం అధ్యక్షుడు శ్రీ యన్. డి. గుల్జారీ నేడిక్కడ విలేకరుల గోష్ఠిలో అన్నారు.

నివేదికను సమర్పించే తేదీ నిర్ణయించటానికి ముందుగానే కేంద్ర ఇంధన విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంతో చర్చించనున్నట్లుగా కూడా ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలకాదులు, ఇ జనిలో పర్యటన ముగించిన సందర్భాన శ్రీ గుల్జారీ నేడు విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, నివేదికను సమర్పించిన తేదీ నిర్ణయించే విషయంలో నదీజలాల సంఘ కాని కేంద్ర ప్రభుత్వంకాని రాజకీయకారణాలను పరిగణనకి తీసుకోలేదని శ్రీ గుల్జారీ ప్రకటించారు.

తమ సంఘం ఇకా మధ్య-ప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో కొన్ని ప్రాంతాలను సందర్శించవలసి ఉన్నదనీ, ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్రాలలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజక్టులను పరిశీలించనూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందనీ ఈ ప్రాజెక్టుల పరిధి అవసరాలను కూడా తాము అందనా వేయటం జరిగినదనీ శ్రీ గుల్జారీ అన్నారు. ఈ పర్యటన అన్నిటికన్నా ముఖ్యమైన ప్రయోజనాలను కూడా మేము అందనా వేయడానికి తోడ్పడిన దని ఆయన అన్నారు.

గణాంక వివరాలలో విరుద్ధాంశాలు లేవట

వివిధ రాష్ట్రాలు అందజేసిన గణాంక వివరాలలో పరస్పర విరుద్ధాంశాలు లేవని పక్షంలో నదీజలాల సంఘం పరిశీలించవలసిన వివాదమేమీలేదని ప్రశ్నించగా, ఈ నదులలో లభించే నీటిని రాష్ట్రాలు తెలిపిన సమాదారం ప్రాతిపదికపై పంచి వేయటం విధి ప్రాజెక్టుల అవసరాలను తీర్చే మార్గాలను చూచించటమే కమిషన్ నిర్వహించ వలసిన కార్యక్రమం అని శ్రీ గుల్జారీ సమాధానం చెప్పారు.

1951 ఒప్పందంలోని అంశాల పర్యవేక్షణ లేదట

నదీజలాల సంఘం నియామకం జరిగిన నాటి నుండి 1951 ఒప్పందం ఒక భాగం కాదనీ, ఒప్పందాన్ని పురస్కరించుకొని జరిగిన నీటి పంపిణీ, గణాంక వివరాలను పూర్తిగా తాము పరిశీలించలేదనీ శ్రీ గుల్జారీ అన్నారు.

నదీజలాల సంఘం విపాసుల తుది పరిశీలనం 1951 ఒప్పందం స్వీకారం జరిగి నీటి కేటాయింపును కూర్చుట మార్చవలసిన టమే కాదా అని ప్రశ్నించగా చర్య తీసుకోవలసినదీలేనిది కేంద్రప్రభుత్వం నిర్ణయించ వలసిన విషయమనీ, వివిధ రాష్ట్రాల అవసరాలను సంఘం పరిశీలిస్తున్నదనీ, ఆయన సమాధానం ఇచ్చారు.

సంఘం నివేదికను సమర్పించటంలో ఆలస్యమైన పక్షంలో ప్రణాళిక క్రమానికి అవరోధం కాదా అని ప్రశ్నించగా కొంత వరకు ఆలస్యం అనివార్యం అయినప్పటికీ ప్రణాళికా క్రమానికి దాని ప్రభావం అంతగా ఉండదని శ్రీ గుల్జారీ అన్నారు.

శ్రీశైలం, పోచంపాడు ఆమోదం పొందని ప్రాజెక్టులట

శ్రీశైలం ప్రాజెక్టు ఉద్దేశించిన విద్యుచ్ఛక్తి పథకమని ఆయన పేర్కొన్నారు. కాని దాన్ని నీటిపారుదల పథకాలతో చేర్చినట్లు పొరపాటు పడ్డారు శ్రీశైలం మరి జాబితాకాని పథకాలని ఆయన అన్నారు.

పశ్చిమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించగోరుతున్న పోచంపాడు ప్రాజెక్టు పూర్వపు హైదరాబాద్ సంస్థానంలో మిలటరీ ఏజన్సీ ప్రభుత్వం ఆమోదించిన ఉత్తర గోదావరి ప్రాజెక్టు రెండూ ఒకటి కాదని శ్రీ గుల్జారీ అన్నారు.

ఏ ప్రాజెక్టు నిర్మాణానికి అయినా కేంద్ర ప్రభుత్వం, లేక ప్లానింగు కమిషన్ అనుమతి ఇవ్వటానికి ఆలస్యం ఏమీ లేదనీ, తమ నివేదిక సమర్పించే సరికు ఏ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వవలదని కేంద్రాన్ని తమ సంఘం కోరలేదని శ్రీ గుల్జారీ వివరించారు.

నదీ ప్రాజెక్టులపై కొంత పర్యవేక్షణ జరిపేటప్పుడు తాము సమ్మోళనకు తెచ్చిన తుందా అని ప్రశ్నించగా అవి చాలా క్లిష్ట సమస్య అని మాత్రమే ఆయన అన్నారు. కోయినా ప్రాజెక్టు వల్ల నదీ జలం వ్యర్థ కాదట

మహారాష్ట్రలోని కోయినా జలాశయ ప్రాజెక్టు వల్ల నదీ జలం అంతగా వ్యర్థ కాదనే తాము భావిస్తున్నట్లు శ్రీ గుల్జారీ అన్నారు. అంతేకాక కోయినా ప్రాజెక్టు ద్వారా లభించే ఈ జలాన్ని, పారిశ్రామిక, తాగునీటి ప్రయోజనాలకు వినియోగించాలని మహారాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో దాదాపు గా భూమి అంతా పేద్యం క్రింద ఉండటం ప్రత్యేకత అని ఆయన అన్నారు.

నదీజలాల సంఘం ప్రాథమిక దృక్పథంతో వ్యవహరిస్తున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆరోపణ విషయం ప్రశ్నించగా తమ విధ్యాలపై దాని వాదం ఉదహరించ ఆయన అన్నారు.

శ్రీ అలూరి సత్యనారాయణరాజు తమ పట్ల ఆదరం చూపారని ఆయన అన్నారు. పాత్రికి ధృవ్రదంతో వ్యవహరించి నట్టు ఆరోపణపై వాస్తవం లేనవి ఆయన అన్నారు.

గుల్జారీ సంఘం ఢిల్లీకి ప్రయాణం

నదీ జలాల సంఘం అధ్యక్షుడు శ్రీ గుల్జారీ, సభ్యులు డాక్టర్ హూన్, శ్రీ జెనీ నేడిక్కడి నుంచి ఢిల్లీకి వెళ్లారు. తాము నివేదిక సమర్పించేలోగా మరో సారి హైదరాబాదుకు వచ్చే అవకాశం లేకపోతే చేస్తే శ్రీ గుల్జారీ అన్నారు.

"యురేనియం నగరం" రష్యాలో కార్మిక స్వర్గమట

మాస్కో, నవంబరు 6

కార్మికులకు ఉచితంగా ఆహారం లభించే మిగిలిన పాంతాలలోని కన్నా జనరాలు అధికంగా ఉండే కార్మిక శిక్షణ పిల్లలు కలిగిన వారికు సదుపాయాలు కలిగిన "యురేనియం నగరం" రష్యాలో ఉన్నట్లు "కమ్యూనిస్టు సోవియట్ పాలిటిక్స్" నేడు ఒక వ్యాసంలో అభివర్ణించినది

గనుల నుండి యురేనియం ఖనిజాన్ని తవ్వితీసే కేంద్రమైన ఈ నగరం రష్యాలో ఉన్నట్టుగా నేడే మొదటిసారిగా వెల్లడైనది

ఇంతగా వర్ణించి నప్పటికీ ఆ నగరం ఎక్కడ ఉన్నది మాత్రం పేర్కొనలేదు

పెకింగ్ సభలో అల్బేనియా దౌత్యోద్యోగుల వాకౌట్

పెకింగ్, నవంబర్ 6

రష్యా అక్టోబర్ విప్లవ వార్షికోత్సవం సందర్భంగా నేడిక్కడ ఏర్పాటైన ఒక సభలో సోవియట్ రాయబారి దర్యా నెంకోవ్ అల్బేనియా కమ్యూనిస్టు నాయకులపై విరుచుకు పడ్డారు. దీంతో ఆ సమావేశానికి హాజరైన అల్బేనియా దౌత్య ఉద్యోగులు వెళ్లిపోయారు.

సాలిన్ పేరు ప్రస్తావించకుండా కమ్యూనిస్టు వ్యతిరేకంగా విమర్శిస్తూ, కమ్యూనిస్టు దేశాలలోని ప్రజలందరు సంఘటితం కావాలని దర్యానెంకో అన్నారు.

సోవియట్ రాయబారి వచనంగిస్తూండగా సమావేశంలోని చైనా కమ్యూనిస్టు నాయకులు మౌనంగా హర్షధ్వానాలు చేయకుండా ఉండటం తమ అసమ్మతిని తెలియజేశారు. చైనా కార్యదర్శి టంగ్-పి-వూ, విదేశాంగ మంత్రి చెన్ యీ ఈ సమావేశానికి హాజరైనారు. రష్యా, చైనా మైత్రి సంఘం కార్యదర్శి లీ నింగ్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

(ఎ. యస్. పి)

నెహ్రూకు కెన్నెడీ ఘన స్వాగతం

కోనెటికట్ పాయింట్ లాడ్జిలో నవంబరు 6

భారత ప్రధాని నెహ్రూకు అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నేడు ఘనమైన స్వాగతం ఇచ్చారు.

ప్రధాని ప్రయాణం చేసిన విమానం న్యూయార్క్‌నుంచి నేటి ఉదయం గం 11.48ని లకు బయలుదేరి వెళ్ళింది.

ఈ నౌకా కేంద్రంపైన ఉదయమంతా వాన ఎండు కురిసింది కాని నెహ్రూ విమానం దిగే సమయానికి మంచు విడిపోయింది.

కెన్నెడీ న్యూపోర్టు రోడ్ ఐలెండునంచి మోటారు లాంచీలో నెహ్రూకు స్వాగతం మిచ్చేందుకు బయలుదేరి వచ్చారు

నెహ్రూ విమానంలోనుంచి అడుగిడగానే కెన్నెడీ ముందుకుకదిలి ఘనమైన స్వాగతం చెప్పారు.

శ్రీమతి ఇందిరా గాంధీ కూడా నెహ్రూతో పాటుగా విమానం నుంచి దిగారు

నౌకాశ్రయం వద్ద సందడి నెలకొంది. అక్కడి గీతాలను ఆలపించారు. ఇంతకన్నా చెప్పుకోదగిన కార్యక్రమం ఏదీ ఇక్కడ జరగలేదు. ఇక్కడ మంచీ నెహ్రూతో కెన్నెడీలు అధ్యక్షుని జెట్ విమానంలో బయలుదేరి వాషింగ్టన్ వెళ్లుతారు. వాషింగ్టన్ వెళ్లేంతవరకు ఉభయులూ ఎవరూ మీడియా వెంట లేదు నెహ్రూకు స్వాగత మిచ్చిన వారిలో భారతదేశంలోని అమెరికా రాయబారి కెన్నెత్ గాల్ బ్రయత్ కూడా ఉన్నారు.

కెన్నెడీ నెహ్రూను, ఆయన బృందాన్ని వారికి కేటాయించిన కార్లవద్దకు తోడ్కొని వెళ్ళారు

కెన్నెడీ సతీమణి తల్లి ఎన్ తంబ్రీ స్వచ్ఛందసేవకురాలైన హామర్‌స్మిత్ శాస్త్రీజీ నౌకలో విహారం చేయటానికి బయలుదేరారు. అక్కడి విందారగించి, తరువాత కోనెటికట్ పాయింట్‌కు తిరిగి వచ్చి, వాషింగ్టన్‌కు బయలుదేరి వెళ్ళాలని వారి కార్యక్రమం

నిన్నటి నారంగన్ పెట్ ఆతిథ్యం

ప్రాంతములకు పర్యటనలంగా ఉన్నది. కాని ఇవాళ మంచు కురిసే యవ్వంట్ల హెలికాప్టరులో పయాణం సాగలేదు

నెహ్రూ న్యూయార్కుకు విన్నవేళలు. గత రాత్రి ఆయన టెలివిజన్ ప్రసంగం చేసినప్పుడు కెన్నెడీ కూడా అక్కడే ఉండి విన్నారు.

నెహ్రూ ఆలస్యపడ చే దినట్లు కనిపించ లేదు దీనివల్ల వారు హాయిగా కెన్నెడీతో సంభాషించారు. వాషింగ్టన్‌కు వెళ్ళే లోపు ముందు ఇద్దరు న్యూపోర్టు ఏరియాలో మూడున్నర గంటలు సంభాషించ వలసి ఉన్నది.

న్యూపోర్ట్ రోడ్ ఐలెండులో నేడు కెన్నెడీ నెహ్రూలకు సమావేశమైనప్పుడు అణ్వస్త్ర పరీక్షల విషయమే ప్రధానంగా చర్చించారు.

అమెరికా వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలు జరిగితే రష్యాలో కొనసాగించ వలసి ఉండదని కెన్నెడీ చేసిన హెచ్చరికలను పురస్కరించుకొని, యీ దృష్ట్యా ఈ పరీక్షలను నిలిపివేయ వలసిందిగా అమెరికానకు నెహ్రూ నచ్చచెప్పగలరని భావిస్తున్నారు.

అమెరికా వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలు జరిగితే రష్యాలో కొనసాగించ వలసి ఉండదని కెన్నెడీ చేసిన హెచ్చరికలను పురస్కరించుకొని, యీ దృష్ట్యా ఈ పరీక్షలను నిలిపివేయ వలసిందిగా అమెరికానకు నెహ్రూ నచ్చచెప్పగలరని భావిస్తున్నారు.

అమెరికా వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలు కొనసాగించకుండా రష్యాలో ఎంత కాలం ఆగి ఉండగలదో కచ్చితంగా చెప్పలేనప్పటికీ కనీసం కొద్ది రోజులు ఆగి ఉండగలదని అమెరికా అధికారులు భావిస్తున్నారు

భారతదేశంనుంచి రష్యాకొనసాగిస్తున్న అణ్వస్త్ర పరీక్షలను నిర్మొగమాటంగా ఖండించి ఉన్నటయితే భారతదేశంవల్ల అమెరికా ప్రజలపైన మరో విధంగా తారతమ్యం వాషింగ్టన్ పోస్టు విన్న వ్రాసింది.

అణ్వస్త్ర పరీక్షలపై ఆంగ్లో, అమెరికన్ తీర్మానం ఆమోదం

ఐక్యరాజ్యసమితి, నవంబరు 6

అణ్వస్త్ర పరీక్షల నిషేధం విషయంలో ఒప్పందం కుదుర్చుకొనే నిమిత్తం తాత్కాలికంగా తగిన తీర్మానం ప్రవేశపెట్టాలని అమెరికా, బ్రిటన్ రష్యాలకు విజ్ఞప్తి చేస్తూ ఆంగ్లో అమెరికన్ తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి రాజకీయ సంఘం నేడు ఆమోదించింది.

సాధారణ సంప్రదాయ నిరాయుధీకరణపై మరో తాత్కాలిక ఒప్పందం అవసరమని రష్యా అభిప్రాయం తెలిపింది.

తీర్మానానికి అనుకూలంగా 67 ఓట్లు, వ్యతిరేకంగా 11 ఓట్లు రాగా, 16 దేశాలు తటస్థం వహించినవి.

విద్యార్థిప్రదర్శకులపై కాల్పులు

అనేకుల మరణం, పలువురికి గాయాలు

గయాక్విల్, (ఇక్వెడార్) నవంబరు 6

నేడిచ్చటి విద్యార్థి ప్రదర్శకులపై సైన్యాలు పోలీసులు కాల్పులు సాగించగా అనేకమంది మరణించారు అనేకులకు గాయాలైనవి.

అధ్యక్షుడు గత శుక్రవారం కయంకాకు వస్తున్నందు విద్యార్థులు వ్యతిరేక ప్రదర్శనలు చేసిన సందర్భంలో యిద్దరు మరణించారు. 11 మందికి గాయాలైనవి. ప్రదర్శకులు పురపాలక సంఘ కార్యాలయాలను తగులబెట్టేశారు పోలీసులపై రాళ్ళు విసిరారు.

దుకాణాలు కార్యాలయాలు మూసివేశారు. గయాక్విల్‌లోని కొన్ని పోలీసు పాంతాలలో అగ్నిహుపక్క జరిగాయి. కొత్త సంఘటనలను నివారించేందుకు సహాయం కోరారు.

ఏథెన్సులో తుపాను

ఏథెన్స్, నవంబర్ 6

నేటి ఉదయం ఏథెన్సు నగర పరిహద్దులోను, పైరస్ రేవులను 3 గంటల సేపు ఏర్పాటుగా వచ్చిన తుపాను వల్ల 27 మంది మరణించారు. 84 మందికి గాయాలైనవని పోలీసు వర్తమానాలు యందు వ్రాయబడింది.

రష్యా విప్లవంలో స్టాలిన్ మహత్తరకృషి

పెకింగ్ బహిరంగసభలో చైనాకమ్యూనిస్టు నాయకుల ప్రశంస

హాంకాంగ్, నవంబరు 6

సోవియట్ "అక్టోబరు" విప్లవంలోను, రష్యా సోషలిస్టు వ్యవస్థ నిర్మాణంలోను స్టాలిన్ నిర్వహించిన మహత్తర కార్యాన్ని ప్రశంసిస్తూ చైనా కమ్యూనిస్టు అగ్రనాయకులలో ఒకరైన వు-యు టాంగ్ నేడిక్కడ బహిరంగ సభలో ప్రశంసించారు

చైనా కమ్యూనిస్టుపార్టీ స్థాయీ సంఘం సభ్యుడు రష్యా చైనా మైత్రి సంఘం ఉపాధ్యక్షుడు ఆయన వు-యు, టాంగ్ ప్రసంగాన్ని పెకింగ్ రేడియో ప్రసారం చేసినది.

లెనిన్ మరణానంతరం సోవియట్ వ్యవస్థ మహత్తర విజయానికై స్టాలిన్ అతిగొప్ప సోవియట్ నాయకుల కృషి అయిన విషయం వివరించారు.

సోవియట్ "అక్టోబర్" విప్లవం 44వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ సోవియట్ వ్యవస్థనియామకానికి నాయకులు లెనిన్, స్టాలిన్ సోషలిస్టు నిర్మాణంలో అతిగొప్ప అభివృద్ధి పరిశోధకులలో అటువంటి నిరంతర పోరాటమే కారణమని కూడా ఆయన అన్నారు. ఈ సభలో సోవియట్ రాయబారి చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు పెక్కుమంది పాల్గొన్నట్లుగా నవ చైనా వార్తా సంస్థ తెలుపుతున్నది.

ఇండోర్‌లో పడగండ్లవాన

ఇండోర్ నవంబరు 6

వారీ జిల్లాలో కూడిన పడగండ్ల వాన వల్ల ఇండోర్ నగరం ఇండోర్ రిపబ్లిక్ అనే గ్రామాలు నష్టపోయాయి.

6 గంటలు అట్టుడుకుతూ 15 నిమిషాలు వడగండ్లవాన కురిసింది.

పేలుడు ప్రమాదం వల్ల బ్రిటిష్ నౌక మునక

60 మంది నావికుల జాడ తెలియని స్థితి

లండన్ నవంబర్ 6

బ్రిటన్‌లోని మిడిత్రిబరో నుంచి కొలంబోకు వస్తు "క్లాన్ కెయిత్" అనే రవాణా నౌకలో పేలుడు సంభవించిన కారణంగా మునిగిపోయింది.

క్లాన్ లైన్స్ అనే బ్రిటిష్ సంస్థకు చెందిన ఈ నౌకలో 68 మంది నావికులు ఉన్నారు వారిలో హాస్టాలు యీ పిల్లు ఉన్నారు.

ఈ ప్రమాదం వార్తను రేడియో ద్వారా తెలిసిన ఉద్యోగులకు అనే ఎలా బ్రిటిష్ నౌక "కెయిత్" నావికులలో ఏడుగురి కాపాడబడ్డారు పేర్కొన్నది మిగిలినవారి కోసం అన్వేషణ జరుగుతున్నది.

ట్యునీషియాకు ఉత్తరంగా ఉన్న ఎలెయిర్ పోర్టులో అనుమతం నిన్న రాత్రి 12 గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన సంభవించినది.

క్లాన్ కెయిత్‌లో రాయనికి ఎదార్థాలు, ఉక్కులు ఇనప గొట్టాలు ఉన్నవి

లోక్‌సభ శీతాకాల సమావేశంలో 20 క్రొత్త బిల్లులపై చర్చ

మార్చి 9 నుంచి తాత్కాలిక బడ్జెట్‌పై చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 6

నవంబరు 20 నుంచీ ప్రారంభమయే లోక్‌సభ శీతాకాల సమావేశంలో 20 అధికార బిల్లులు చర్చకు రానున్నాయి

నవంబరు 27 నుంచీ రాజ్యసభ ప్రారంభమవుతుంది. దీనికి ఇదివరకే 15 న లోక్‌సభ సమావేశం డిసెంబరు 22 న రాజ్యసభ సమావేశం సమాప్తమవుతాయి.

ప్రస్తుత మూడవ ప్రకారం నేటి లోక్‌సభ మార్చి 9 న సమావేశమై తాత్కాలిక బడ్జెట్ పై చర్చిస్తుంది.

ఆ పరిస్థితిలో క్రొత్త లోక్‌సభ చేరేంత వరకూ సమావేశ మవుతుంది

నవంబరు సమావేశంలో అంతర్జాతీయ పరిస్థితిపై చర్చిస్తారు. నెహ్రూ అమెరికా పర్యటనను దృష్టిలో పెట్టుకొని తాగానే, తేదీ నిర్ణయిస్తారు.

ధరల పెరుగుదలతో తయారయిన ముడి సరుకులపై సుంకం పెంచే విషయాన్ని పరిశీలిస్తారు. కార్మిక సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించేందుకు యీ సుంకాన్ని వినియోగిస్తారు.

బొగ్గుగనుల చట్టాన్ని సవరించే విషయం కూడా పరిశీలిస్తారు

కరెన్సీనోట్ల మార్పిడిగా ఉండే పరిమాణం చట్టం ప్రకారం నిషేధించ దానికి క్రిటికల్‌గా నవంబరు చట్టాన్ని సవరిస్తారు. తంతి తీగలను అక్రమ పద్ధతులలో ఉపయోగించే వారికి పరిహారం ఎక్కువ శిక్ష విధించేదుకు వీలుగా ఒక బిల్లును ప్రతిపాదిస్తారు.

రెళ్ళను వడగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి రైల్వే మంత్రిత్వశాఖ ఒక బిల్లును ప్రవేశపెడుతుంది.

అణుశక్తిపై క్రొత్త కొలమాన్ని కూడా యీ సమావేశంలో చర్చకు వస్తుంది.

పంచాంగం

మంగళవారం
7-11-1961

శ్రీ క్లవ తండ్రక అశ్వయుజ బహుళ తదుర్దశి ఎగలు 3. 21 వరకు. చిత్త ఉదయం 10.9 వరకు. వర్జ్యం వగలు 3-57 మొదలు 28 వరకు. చతుర్థి తిథి.

(పావళి పండుగ)

వ్యాపారస్తులకు :- వెండి బంగారాలు కొంటు, ప్రత్తి నూలు విలకడ. నూనెదినుసులు మంచి మంచి, బెల్లం పొగాకు మంచి, ధాన్యాలు అవరాలు మార్చుకుండవు.

రైతులకు :- మామూలు దైనందిన తతంగాలు చూచుకొనుట మంచిది పశువులకు గాయాలు తగులు అవకాశమున్నది.

మంచిచెడ్డలు :- దానధర్మాలకు. బహుమతులు. పొందుటకు. ఇచ్చుటకు. పెద్దలకు కలుసుకొనుటకు విందులకు పూజలకు. నూతనలెఖ్ఖలు ప్రారంభించుటకు మంచిది. వ్యవసాయాలు అగాంతి తెల్లింపు వంటివలను వినవచ్చును.

అదృష్టసంఖ్యలు:- 9 8 7

ఆంధ్రభూమి

మంగళవారం నవంబరు 7, 1961

అణ్వస్త్ర పరీక్షలు: నెహ్రూ స్పష్టీకరణ

అణ్వస్త్ర పాటవ పరీక్షల విషయంలో రష్యా, అమెరికా ఉభయ దేశాలు ఎవరు ఎక్కువ దోషులు? పరీక్షలను తాత్కాలికంగా నిలుపుచేసి నిరాయుధీకరణ సమాలోచనలు జరపాలనే ఒప్పందాన్ని అతిక్రమించినదెవరు? ఎక్కువ దోషం రష్యాదేనని ఒప్పందానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన రష్యాయేనని అంతర్జాతీయ రాజకీయ పరిశీలకులు అంగీకరింతక తప్పదు. ఐతే ఇండియా ఆ సంగతిని బహిరంగంగా విశ్వరాజ్య సమితిలో ఎండుకు వ్రకటించిందనుకు? అక్కడ కృష్ణ మీనన్ రష్యా అమెరికాలను తోడించి మాటాడతారేమి?

అమెరికా గడ్డమీద పండిత నెహ్రూ అరుగు పెట్టాక పాల్గొన్న మొదటి టెలివిజన్ కార్యక్రమంలో అక్కడి విలేకరి ప్రతినిధులు నెహ్రూను అ ప్రశ్నలే సూటిగా వేశారు. కాలా ఘాటుగా వేశారుకూడా. ఇండియా వంటి "తటస్థ రాజ్యాలు" అమెరికాను విమర్శించడంలో చూపే ధైర్యం రష్యా దగ్గరకు వచ్చే సరికి వస్త్రగిల్లుతుందనీ, ఇండియా తైదేశిక విధానంలో పాక్షికత ఉందనీ అమెరికా వారి లీరోపణ. దాని లోని నిజానిజాలటుంచి, అటువంటి అపోహలకు ఆస్కారం కలిగించింది విశ్వరాజ్య సమితిలో కృష్ణ మీనన్ ప్రసంగాలు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలపై తన అభిప్రాయాలను నెహ్రూ స్పష్టీకరణ చేశారు. రష్యా అమెరికాలను సమాన దోషులుగా ఎంచడం ఇండియా ఉద్దేశం కాదన్నారు. "ఒప్పందాన్ని భగ్నంచేసినది రష్యాయే నని అంగీకరించవలసి ఉంటుంది. అంచేత కొత్తగా ఏర్పడిన పరిస్థితి రష్యా కల్పించినదే." అన్నారు నెహ్రూ. అంతవరకూ అంగీకరిస్తూ, "అయితే మొత్తం ఈ పరీక్షలూ, అణు బాంబులూ, హైడ్రోజన్ బాంబులూ—అన్నీ దుర్మార్గమైనవనే నేను భావిస్తున్నాను" అన్నారు.

నిరాయుధీకరణ సమస్యపై రష్యా పిడివాదాన్ని పైతం నెహ్రూ స్పష్టంగా ఖండించారు. "అణ్వాయుధాలపై అంతర్జాతీయ పర్యవేక్షణ, అజమాయిషీలతో కూడిన ఒడంబడిక కోసం ప్రయత్నించడానికి మొదటిమెట్టు పరీక్షల నిలుపుదల. కిందటోలు అజమాయిషీ- ఈ నిలుపుదల కాలంలో కూడా అమలు జరగాలనే ఇండియా కోరుతున్నది సాధ్యమయితేమంచిదే-అయితే నిరాయుధీకరణపై సంపూర్ణమైన ఒప్పందం కుదిరేలోపుగా పాడవ పరీక్షలు జరుపుకుండానిని పట్టుదలమాత్రం ప్రమాదకరమైనది." అని నెహ్రూ స్పష్టం చేశారు.

చాలా ముఖ్యమైన స్పష్టీకరణఅది. రష్యాపట్ల ఇండియా పాక్షికత చూపుతున్నవల ఆరోపణ నిరాధారమైనదనీ, రష్యా పరీక్షలను ఇండియా ఆమోదించడం లేదనీ, అమెరికన్ ప్రజలకు తెలియ జెప్పడంతో మన వైదేశిక విధానం మీద అమెరికాకున్న అపోహలలో ఒకటైనా తొలగిపోవాలి.

టెలివిజన్ కార్యక్రమంలో నెహ్రూపై ప్రశ్నాపరంపరాలు గుప్పించిన ప్రతినిధులంతా ఎక్కువ భాగం కృష్ణమీనన్ ఉపన్యాసాలను నెహ్రూదృష్టికి తెచ్చారు మీనన్ అభిప్రాయం అది కాలనీ, మీనన్ ప్రసంగాలలో తన కలవాంటి అర్థాలు గోచరించడం లేదనీ నెహ్రూ సర్ది చెప్పవలసి వచ్చింది. ఆయనే కదే తప్పదు. కృష్ణ మీనన్ ప్రధానికి అత్యంత ఆప్తుడు. ఇండియా అమెరికాల మధ్య వచ్చే అపోహల కన్నింటికీ ప్రముఖంగా కృష్ణమీనన్ గారకుడే అయినా, ఎందువల్లనో గాని ప్రధాని నెహ్రూ వాటి దుష్ఫలితాలనైనా భరిస్తారు. గాని, మీనన్‌ను వదులుకోరు. కనీసం దారిలో పెట్టరు.

నెహ్రూ అమసరిస్తున్న వైదేశిక విధానం ప్రాథమికంగా విజ్ఞతతో కూడినదీ, ఇండియాకు ఏకైక శరణమైనది. కాని, మీనన్‌కు అంతర్గతంగా ఉన్న అమెరికా ద్వేషంవల్ల. ఆయన దురుకు వ్రసంగాలవల్ల అనవసరంగా ఇండియాపట్ల అమెరికా ప్రజలకు అపోహలు కలుగుతున్నాయి; నెహ్రూ ఆదర్శాలవారికి సరిగా అర్థంకాకుండా పోతున్నాయి. వాటిని తొలగించడానికి నెహ్రూ స్వయంగా పూనుకోవలసి వస్తున్నది.

అయితే ఒక్కటే ఆశారేఖ. నెహ్రూ అమెరికా ఏర్పాటన చేసినప్పుడల్లా ఇండో అమెరికన్ స్నేహ బాంధవ్యాలు పెంపొందుతున్నాయి. మీనన్ తరహానే అండ ఆని అమెరికన్లు సరిపెట్టుకుని, నెహ్రూ అదర్శాలను సరిగా అర్థం చేసుకోగల్గుతున్నారు. ప్రపంచంలోకెల్లా పటిష్టమైన ప్రజాస్వామిక దేశం అమెరికా. జనాభాపరంగా" అన్ని ప్రజాస్వామ్య దేశాలలోకి పెద్దది ఇండియా. ఉభయ దేశాల మధ్య మైత్రి దృఢతరం కావడం ప్రపంచ శాంతికే బలం చేకూరుస్తుంది. అందుకే అమెరికా ప్రజలూ, పాలక వర్గం. నెహ్రూ కెనెడీ సమావేశానికి. అత్యంతప్రాముఖ్యమిస్తూ సత్ఫలితాలు రావాలని చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నవి.

ఘనా బ్రిటిష్ మంత్రి ఆగమనం

అక్రా, నవంబరు 6

గురువారంనాడు ప్రారంభ మవ్వబోయే ఎలిజబెత్ వ్యాధిన గురించి శ్వాసనం క్రమంతో చర్చలు జరిపే నిమిత్తం బ్రిటన్ కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి శ్రీ డంకన్ శాండీస్ లండన్ నుంచి విమానంలో నేడిక్కడకు వచ్చారు.

ప్రముఖ కాంగ్రెస్‌వాది బి. ఎన్. హిరేమఠణం

బొంబాయి, నవంబరు 6

మహారాష్ట్రకాంగ్రెస్ సంఘమాజీ అధ్యక్షుడు శ్రీ బి ఎన్ హిరేమఠాధిపతి ఆలో మధ్యాహ్నం 1-30 గంటలకు మరణించారని ఇక్కడికి అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది నానిక్ జిల్లాలోని ఆయన స్వగ్రామం మాలెగావ్‌కు ఆయన మృతదేహాన్ని తీసుకు వెళ్ళారని వార్తలు తెలుపుతున్నాయి వీరు వెంటనే మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవ్‌హాన్ బొంబాయి నుంచి మాలెగావ్‌కు వెళ్ళారు.

ప్రభుత్వం అపీలుకు హైకోర్టు నిరాకరణ

హైదరాబాద్, నవంబరు 6

వ్యభిచార నిరోధక చట్టం క్రింద పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుకంటె తక్కువ వరకలిలో మన్న ఉద్యోగులు కేసులను సమోదు చేయకూడదన్న కొవ్వూరు మేజస్ట్రేటు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న అపీలును హైకోర్టు నిరాకరించింది.

ప్రాసిక్యూషన్ కథనం వారం తణుకు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరు, మోలు మంగమ్మ ఇంటిపై దాడిచేసి, ఆమె వ్యభిచార గృహాన్ని నడుపుతున్నట్టు నేరాన్ని ఆరోపించారు.

చట్టం మేరకు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు హోదాకు తక్కువ అధికారులు ఈలాంటి కేసులను పట్టకూడదని కొవ్వూరు మేజస్ట్రేటు తీర్పు ఇచ్చారు.

ఆ సమయంలో పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరుతో కూడా డిప్యూటీ సూపరింటెండెంటుకూడా వున్నారని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు అప్పీలు చేసింది.

వ్యాయమూర్తి శ్రీ నసీరుద్దీన్ ఈ కేసును విచారించి, ఛార్జిషీటు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరే దాఖలు చేశారని డిప్యూటీ సూపరింటెండెంటు ప్రముఖ పాత్ర నిర్వహించలేదు అని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో రేవుల అభివృద్ధి

కోనసీమ మండలిచే కళాశాల విద్యార్థుల వ్యాసరచన పోటీలు

కమలాపురం, నవంబర్ 6

"ఆంధ్రప్రదేశ్‌లో రేవులభివృద్ధి"అనే అంశంపై అమలాపురం కోనసీమ అభివృద్ధి మండలివారుకళాశాలవిద్యార్థులకు వ్యాసరచన పోటీ జరుపుతున్నారు. ఈపోటీలో గెలుపొందినవారికి రు 50,40,30,20 నాలుగు బహుమతులు ఇస్తారు. బహుమతులు రొక్కరూపంలో కాని పుస్తకరూపంలో గాని ఉంటాయి. ఈ పోటీలో ఆంధ్ర ఉస్మానియా, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు అనుబంధమైన కళాశాల విద్యార్థులెవరైనా పాల్గొనవచ్చు.

ఈ వ్యాసం ఆంగ్లంలోగాని, తెలుగులోగాని ఉండవచ్చు 2వేల మాటలకు మించరాదు. పైవుచేసినగాని మంచిదస్తూరితోగాని, కాగితం ఒకవైపునే వ్రాసి నవంబరు 15 లోగా రిజిస్టర్డు పోస్టుద్వారా పంపాలి

విద్యార్థులు తాము చదివే వ్యవసాయంతోపాటు వారు చదువుతున్న కళాశాల ప్రిన్సిపాల్ నుంచి వారు విద్యార్థులైనట్లు ఒక సర్టిఫికెట్ పొంది, దానిని పొందుపరచాలి.

ఈ వ్యాసాలను కోనసీమ అభివృద్ధి మండలి కార్యవర్గంవారు పరిశీలిస్తారు. ఏ తరగతి బహుమతి నైనా సమానస్థాయిలో వ్రాసిన వారికి దానిని పంచిపెడతారు. ఉత్తమ వ్యాసాల నిర్ణయం ఈ కార్యవర్గంపై ఆధారపడి ఉంటుంది.

అఖిల భారత నౌకా ఉత్సవదినం డిసెంబరు 15 లోగా బహుమతులు పొందిన వ్యాసాలు ప్రకటిస్తారు.

వ్యాసాలు పంపగోరే విద్యార్థులు శ్రీ బి. ఏ. ఆర్, సోమయాజులు ఎం. ఎ బి ఇడి విద్యానగరం, అమలాపురం తూర్పుగోదావరి జిల్లాకు పంపాలి.

పశుప్రదర్శన

సికింద్రాబాద్, నవంబరు 6

ఈనెల 8వ తేదీ పాయంత్రం 3 గంటల నుండి సికిందరాబాద్ రాంగోపాల్ పేట ప్రభాత్ ఆటోమోబైల్స్ దుకాణం వీధిలో పశుప్రదర్శన జరుగుతుంది.

ఆమువారిక్రమంలకళాశాల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ శాసన సభ్యుడు శ్రీబి. వి. గురుమూర్తి మాజీ మేయరు. యస్. ఆర్ వెంకటేశం, శ్రీ యు ఉ లు ధనలాల్ యాదవ్. వెంకయ్య మోసిబేగ్, మాంకాళి, గిండియ్య. ఈ ప్రదర్శనలో పాల్గొంటారు.

యాదవ సంఘం ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేస్తోంది.

సైకిళ్ళు, జేబు దొంగలకు శిక్షలు

ఏలూరు, నవంబరు 6

ఏలూరు అడిషనల్ జూడిషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ టి సి సాంబశివరెడ్డి ఏడు సైకిళ్ళు దొంగిలించినందుకు షేక్‌మస్తాన్ అనే మస్తాన్‌కు 6 నెలల జైలు శిక్ష విధించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శ్రీయుతులు కె కృష్ణారావు యస్. నాగేశ్వరరావులు ఈ నిందితులపై ఏడు ఆరోపణలు చేశారు.

జేబు దొంగతనం నేరంపై టి కె బాబురావుకు 4 నెలల శిక్ష కారాగార శిక్ష విధిస్తూ శ్రీ సి సాంబశివరెడ్డి తీర్పు చెప్పారు. (స్వ. వి.)

బంచరుపార్లమెంటుసీటు

శ్రీమండలి కృష్ణారావు నిరాకరణ

మచిలీపట్నం, నవంబరు 6

బందరు నియోజకవర్గమునకు పార్లమెంటు అభ్యర్థిగా నుండవలసిందిగా తమ పేరును కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డువారు సూచించినందులకు. శ్రీమండలి వెంకటకృష్ణారావు (ప్రస్తుత పార్లమెంటు సభ్యులు) నిరాకరిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులకు లేఖ వ్రాసినట్లుగా దూరదూరంగా తెలుస్తున్నది.

శ్రీ కృష్ణారావు అవనిగడ్డ అసెంబ్లీ సీటుకు కాంగ్రెసు అభ్యర్థిగా నుండుటకు దరఖాస్తు చేయుట పాఠకులకు విదితమే ఆ నియోజకవర్గమునకే ప్రస్తుత నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ చల్లపల్లి రాజాగారు కూడా దరఖాస్తు చేసియున్నారువి

జనరల్ ఎన్నికలకు కమ్యూనిస్టు అభ్యర్థులు

112 అసెంబ్లీ సీట్లు 16 లోక్‌సభ సీట్లకు పోటీ: రాష్ట్ర పార్టీ నిర్ణయం

(ఆంధ్ర భూమి ప్రతినిధి)

హైదరాబాదు నవంబర్ 6

రాష్ట్ర శాసన సభకు స్థానాలకు జరిగే ఎన్నికలలో 112 మంది అభ్యర్థులను నిలబెట్టడానికి ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ కౌన్సిల్ నిర్ణయించింది. ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులను బలపర్చాలని కూడా నిర్ణయించింది.

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కౌన్సిల్ సమావేశాలు గుంటూరులో అయిదురోజులపాటు జరిగాయి. ఆ సమావేశంలో పై నిర్ణయం తీసుకోవడం జరిగింది.

రాష్ట్రంనుంచి లోక్‌సభ స్థానాలకు 16 మంది నిలబెట్టాలనికూడా కౌన్సిల్ నిర్ణయించింది రాష్ట్రంనుంచి లోక్‌సభకు 43 గురు సభ్యులను క్రమే ఎన్నుకొనవలసివుంది రాష్ట్రశాసనసభకు మరో 35 మంది సభ్యులనూ, లోక్‌సభకు మరో 4 గురు సభ్యులను నిలబెట్టడానికి రాష్ట్ర సెక్రటేరియట్‌కు కౌన్సిల్ అధికారం ఇచ్చింది. రాష్ట్ర శాసన సభకు తదితర నియోజకవర్గాలనుంచి పోటీచేసే ఏ అభ్యర్థినైనా జిల్లాకార్యదర్శి అన్న అంశంపై నిర్ణయంతీసుకునే అధికారాన్ని కూడా రాష్ట్ర కౌన్సిలేరియట్‌కు కౌన్సిల్ అధికారం ఇచ్చింది చిత్తూరు నియోజకవర్గంనుంచి లోక్‌సభకు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి పోటీ చేయడంలేదు ఆ నియోజక వర్గంనుంచి లోక్‌సభ సభ్యురాలి శ్రీ అనంతశయనం అయ్యంగార్ లోక్‌సభకు పోటీచేస్తారు.

హైదరాబాద్‌నగరం

ముషీరాబాద్ నుంచి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి పత్తర్‌ఘట్టినుంచి దాక్టరు రాజ బహదూర్ గౌడ్ పోటీచేస్తున్నారు

కర్నూలుజిల్లా

మిడుతూరు నియోజకవర్గానికి శ్రీ చంద్రపుల్లారెడ్డి పత్తికొండకు శ్రీ యం. లక్ష్మీనారాయణరెడ్డి (స్వతంత్రు) లను అభ్యర్థులుగా నిర్ణయించారు. ఎర్రకొండపాలెం అభ్యర్థిపేరు తరువాత ప్రకటిస్తారు.

మహబూబ్‌నగర్ జిల్లా

అచ్చంపేటనుంచి శ్రీ సుంకా అచ్చాలు, కొల్లాపురంనుంచి శ్రీ కటికేపేని గోపాలరావులు కమ్యూనిస్టు అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. కల్వకుర్తినుంచి పోటీచేసే అభ్యర్థిపేరు తరువాత ప్రకటిస్తారు.

మెదక్ జిల్లా

దామ్మటనుంచి శ్రీ యం. కె మోయినుద్దీన్, నర్సాపురంనుంచి శ్రీ పి. పకర్ రెడ్డి, జహీరాబాద్ నుంచి శ్రీ రామారావు పంపాక్షులార్ లు పోటీచేస్తున్నారు. నిడ్దిపేట, మెదక్‌లనుంచి పోటీచేసే అభ్యర్థులపేర్లు తరువాత ప్రకటిస్తారు.

నిజామాబాదుజిల్లా

బాలకొండనుంచి శ్రీ జి. నరసారెడ్డి పోటీచేస్తున్నారు.

అదిలాబాదుజిల్లా

ఆదిలాబాద్ నుంచి శ్రీ కనల రామకృష్ణయ్య బోథ్ నుంచి శ్రీ పి రాజిరెడ్డి పోటీచేస్తున్నారు. ఆసిఫాబాద్ నుంచి పోటీచేసే అభ్యర్థిపేరు తరువాత ప్రకటిస్తారు.

కరీంనగర్ జిల్లా

మెట్టపల్లినుంచి శ్రీ సి. ప్రభాకర్, పిరిపల్లినుంచి శ్రీ ఉద్దం ఎల్లారెడ్డి, చొప్పదండినుంచి శ్రీ పొలంపాటి లొక్కారావు, ఇందుర్తి నుంచి శ్రీ సి. హెచ్. వేంకటరామారావు కరీంనగరు లోకసభ స్థానానికి శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావుల పోటీ చేస్తున్నారు నేడు 8. హుజూరాబాద్ అభ్యర్థుల పేర్లు తరువాత ప్రకటిస్తారు.

వరంగల్ జిల్లా

భిక్లమాచర్ల నుంచి శ్రీ కొండపల్లి గోపాలరావు. జనగామ నుంచి శ్రీ కె. రామచంద్రులు చెరియాల నుంచి శ్రీ జి గోపాల రెడ్డి, మహబూబాబాదు నుంచి, శ్రీ నెల్లుట్ల మోహనరావు. ముదిగొండ నుంచి శ్రీ ఎస్. ఏ కె ప్రసాద్, ఎర్రకాలువ (రిజర్వుడు) నుంచి శ్రీ గూడపాక ధర్మయ్య. నరేంపేట నుంచి శ్రీ అగినిన ఎలి వేంకటేశ్వరరావు పరస్పేట నుంచి శ్రీ పెద్దాల రాఘవరావు. వరంగల్ (లోకసభ) నుంచి శ్రీ సర్వదాస భద్రరామనాథం. మానుకోట(లోకసభ) నుంచి శ్రీ తిగల సత్యనారాయణ రావులు పోటీ చేస్తున్నారు

ఖమ్మం జిల్లా

భద్రాచలం-శ్రీ మహమ్మద్ తహసీల్ బాబాగంగం పహాడ్ (తెరగ) శ్రీ కిలగల బుచ్చయ్య. పాలకుర్తి-శ్రీ పర్సి సత్యనారాయణ ఇల్లెందు-శ్రీ కె ఎల్. నరసింహారావు ఖమ్మం-శ్రీ నల్లమల ఏసాదరావు. పాలేరు (రిజర్వుడు)-శ్రీ తామరపు పెద్దన్న వెన్నూరు శ్రీ పట్టి కొండ నాగేశ్వరరావు. ఖమ్మం (లోకసభ)-శ్రీ టి. బి. పిలీ రావులు పోటీ చేస్తున్నారు

శ్రీకాకుళం

నాగూరు (రిజ) శ్రీ బద్దగ శ్రీరాములు కోటూరు (రిజ) శ్రీ పద్దేపల్లి నరసింహులు. ఉనుకూరు శ్రీ బాబూ పరంకుశం నాయుడు పాతపట్నం తరువాత (ప్రకటిస్తారు) పోలాకి:- శ్రీ మద్దిలి తులసీదాసు

విశాఖ పట్నం

అనకాపల్లి :- శ్రీ కె. గోవిందరావు కొండకర్ల :- శ్రీ పి. సి. నాయుడు. టుయకా రావుపేట :- (రిజ) శ్రీ నుండే పిచ్చయ్య పీఠాపట్నం :- గుజ్జు శ్రీ రామనాయుడు శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి.

అనకాపల్లి లోకసభ :- శ్రీ జె. వి. కె. వల్లభరావు.

తూర్పుగోదావరి

రాజోలు (రిజ) శ్రీ భూపతి వారాయణ మూర్తి సామర్లకోట :- శ్రీ ఉండవల్లి వారాయణమూర్తి రాజమండ్రి శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి తాళ్ళరేవు :- (తరువాత ప్రకటిస్తారు) అనపర్తి శ్రీ పాలచర్ల వసంతరామన్న పెద్దాపురం లోకసభ (రిజ) వాడపల్లి సాంబ అమలాపురం (రిజ) శ్రీ కానేటి మోహనరావు

పశ్చిమ గోదావరి

పెనుగొండ :- శ్రీ వి. కె. సత్యనారాయణ ఉండి :- శ్రీ అత్తులూరి సర్వేశ్వరరావు ఆకివీడు :- (తరువాత ప్రకటిస్తారు) పి. తిలపూడి (రిజ) శ్రీ కొండ్రు సత్యనారావు పేలవరం :- శ్రీ కె. బాబూరావు భీమవరం :- (తరువాత ప్రకటిస్తారు. ఆచంట (రిజ) :- వడ్డి శ్యామసుందరరావు గోపాలపురం :- ఇరపాటి సుందరరావు (స్వతంత్ర) పాలకొల్లు :- (తరువాత ప్రకటిస్తారు. నరసాపురం :- లోకసభ శ్రీ ఉద్దరాజు రామం ఏలూరు లోకసభ శ్రీమతి వీరంచింత విమలాదేవి.

కృష్ణాజిల్లా

అవనిగడ్డ :- శ్రీ నవకా బుచ్చికోలయ్య నిడుమోలు (రిజ) గుంటోరు బావయ్య గుడివాడ (రిజ) శ్రీ గంజి రామారావు గన్నవరం :- (రిజ) శ్రీ పి. సుందరయ్య మైలవరం :- శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు తిరువూరు :- శ్రీ మంక వీరభద్రరావు పుయ్యూరు :- శ్రీకరియాల గోపాలరావు నందిగామ :- విల్లలపల్లి వెంకటేశ్వరులు కంకిపాడు :- శ్రీ మెనేని లక్ష్మణస్వామి విజయవాడ (ఉత్తరం) శ్రీ తమ్మిన పోతరాజు నూజివీడు :- శ్రీ దాసరి నాగభూషణం విజయవాడ లోకసభ:- శ్రీ నందూరి ప్రసాదరావు గుడివాడ లోకసభ:- శ్రీ పి. వి. కృష్ణారావు.

గుంటూరు జిల్లా

గుంటూరు (ఒకటి):- శ్రీ కనవర్తి నాగయ్య. గుంటూరు (రెండు):- తరువాత ప్రకటిస్తారు) మంగళగిరి:- శ్రీ వేమూలపల్లి శ్రీ కృష్ణ. పెదకూరపాడు:- శ్రీ పుతుంబాక వెంకటపతి గురజాల :- శ్రీ కోలా సుబ్బారెడ్డి. పినుకొండ:- శ్రీ పి. వి. శివయ్య నరసరావుపేట:- (తరువాత ప్రకటిస్తారు.

చీరాల:- శ్రీ జాగర్లమూడి లక్ష్మీనారాయణ అమ్మనబోలు:- శ్రీమాదల నారాయణస్వామి, సంతమాగలూరు (రిజ) శ్రీ తిరువల చంద్రయ్య. మార్టూరు:- శ్రీ పెదపల్లి శ్రీరాములు రేపల్లె శ్రీ కోరాటల సత్యనారాయణ వత్తెనపల్లి: శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వతంత్ర తెనాలి లోకసభ (తరువాత ప్రకటిస్తారు)

నల్గొండ జిల్లా

ఆలేరు:- శ్రీమతి అరుట్ల కమలాదేవి. భువనగిరి:- శ్రీ అరుట్ల రామచంద్రారెడ్డి. రామన్నపేట:- శ్రీ కె. రామచంద్రారెడ్డి నల్గొండ:- శ్రీ బి. ధర్మభిక్షం మిర్యాలగూడెం:- శ్రీ నంద్యాల శ్రీనివాసరెడ్డి సూర్యాపేట (రిజ) శ్రీ ఉపద్ల మల్లూరు, నాగారం:- శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి హుజూర్ నగర్:- శ్రీ దొడ్డం నరసయ్య మిర్యాలగూడెం:- శ్రీ చలా సీతారామరెడ్డి పేట పూరు:- (రిజ) శ్రీ పెద్దలు చినకొండూరు తరువాత ప్రకటిస్తారు నల్గొండ లోకసభ శ్రీ రావినారాయణ రెడ్డి. మిర్యాలగూడ లోకసభ (రిజ) శ్రీ పి. లక్ష్మీదాసు.

నెల్లూరు జిలా

కోవ్వూరు:- శ్రీ బసవారెడ్డి శంకరయ్య బుచ్చి రెడ్డి పాళ్యం (రిజ) శ్రీ నల్లపేనేని నెల్లూరు:- శ్రీ కనుమూరు రాసుకోటయ్య ఉదయగిరి:- శ్రీ నూరా పాపిరెడ్డి కనిగిరి:- శ్రీ కోటపాటి గురుస్వామి రెడ్డి కొండపి:- శ్రీ సానికొమ్ము రామిరెడ్డి దర్శి:- శ్రీను. సుంకారెడ్డి. మార్కాపురం లోకసభ శ్రీ గుజ్జల మలమంచారెడ్డి

చిత్తూరుజిల్లా

వడమాలపేట :- శ్రీ జి. శివయ్య. కార్వేటినగరం :- శ్రీ మెకిటన యుకుపయ్య :- శ్రీ ఎ. సి. వెజ్జపేట శెట్టి, పీలేరు :- శ్రీ కె నారాయణ మదనపల్లి శ్రీ డి. పిలారామయ్య.

కడపజిల్లా

కమలాపురం :- శ్రీ ఆర్. శివరామిరెడ్డి. పెదుమూరు శ్రీ పి యల్ నరసింహారెడ్డి కడప లోకసభ :- శ్రీ వై. ఈశ్వరరెడ్డి.

అనంతపూరు జిల్లా

పుటూరు :- (రిజ) శ్రీ తరిమిల నాగిరెడ్డి తాడిపత్రి:- (రిజ) శ్రీ మునినాయక్ గుత్తి: శ్రీ కె. వి. ఆదినారాయణరెడ్డి.

విద్యార్థులకు వక్తృత్వ, వ్యాస రచన పోటీలు

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయం వారిచే నిర్వహణ

హైదరాబాదు, నవంబర్ 6

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్రభాషా నిలయం వారిచే కాలేజి హైస్కూలు విద్యార్థులకు వక్తృత్వ, వ్యాస రచన పోటీలు ఏర్పాటు చేయబడ్డాయి.

కాలేజి విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నవంబరు అన. హైస్కూలు విద్యార్థులకు నవంబరు 13 వ. వ్యాసరచన పోటీలు నవంబరు 14 వ జరుగుతాయి.

నవంబరు 15 లోగా కథలు పంపాలి. ప్రతి కాలేజినుంచీ హైస్కూలు నుంచీ ఇద్దరేసి విద్యార్థులు పోటీ యివచ్చు.

మహబూబ్‌నగర్‌లో గిడ్డంగుల నిర్మాణం

మహబూబ్‌నగర్, నవంబర్ 4

జిల్లాలోని సహకార మార్కెటింగు సంఘాలకు రాష్ట్రం సహాయంచేసే ఎరువులు ఇక్కడ రు. 30 000 ల వ్యయంతో ఒక ప్రధాన గిడంగి నిర్మించబడానికి ప్రణాళికలనూ, అంచనాలనూ పంపవలసిందిగా మహబూబ్‌నగర్‌లోని సహకార మార్కెటింగు సంఘ లిమిటెడ్‌ను కోరడమైనది.

బాదేపల్లిలో రు. 34 190ల వ్యయంతో ఒక ప్రధాన గిడ్డంగి నిర్మింపబడింది వాడ్ నగర్‌లోని సహకార గ్రామీణ బ్యాంకు రూ 30 000ల అంచనా వ్యయంతో ఒక గిడంగి నిర్మాణాన్ని పూర్తిచేసింది. కొండంగల్‌లోని సహకార మార్కెటింగు సంఘం రూ 20,000 ల అంచనాతో ఒక గిడ్డంగి నిర్మాణాని తలపెట్టి పనిచేస్తున్నది కొడంగల్‌లో కూడా అప్పంపేట సహకార మార్కెటింగు సంఘం రూ 25,000 అంచనా వ్యయంతో ఒక ప్రధాన గిడ్డంగిని నిర్మించాలని తీర్మానించింది.

బాదేపల్లి, వాగర్ కిర్నూలు, కల్వకుర్తి మార్కెటింగు సంఘాలు రసాయనికి ఎరువుల సరఫరా విషయాలను చూస్తున్నవి. వ్యవసాయ సరఫరా సంఘాలను చైతన్యవంతం చేయటానికి కృషి జరుగుతున్నది.

మహబూబ్‌నగర్‌లో భూదాన యజ్ఞ సమితి శాఖవారు 1956 లో శ్రీ వినోబాభావే మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించిన సందర్భంలో 60,000 ఎకరాల భూమిని పేకరించారు. ఇందులో 25 000 ఎకరాలకుపైగా భూములు లేని పేద వారికి పంచిపెట్టారు. ఈ భూదాన విరాళాలతో పాటు గ్రామదానం ఉద్యమంకూడా వేగాన్నిండుకొన్నది. ఇలాంటి దాన గ్రామమొక సర్పంగవరం గ్రామంలో ప్రభుత్వం అవేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది.

ఈ జిల్లాలో సర్వోదయ సాహిత్యం కూడా అమ్మబడుతున్నది పి నోబాజీ వ్రాసిన "గీతా ప్రవచనం" 500 ప్రతులు అమ్ముడుపోయినవి.

పరిషత్తు ఉపాధ్యాయుల సంఘం

మహబూబ్‌నగర్ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం ఇటీవల ఏర్పడింది. ఇందులో 2,025 మంది సభ్యులున్నారు ఈ సంఘంవారు గ్రామాలలోని వివిధ ప్రాంతాలలో స్వల్పకాలిక శిక్షణ శిబిరాలను కూడా నిర్వహిస్తున్నారు

గాజులపేట గ్రామంలోని చేతి గాజుల ఉత్పత్తిదారులకు జీవనాధారం కల్పించడానికి, ఆదుపక ఉత్పత్తిదారులను ప్రవేశపెట్టటానికి జిల్లా ప్రధాన కేంద్రంలో 1955-56 లో గాజుల తయారీ పథకం ప్రవేశపెట్టారు ఈ కేంద్రం 1958 లో సహకార సంఘంగా మార్పుబడింది. ఎత్తుపల్లం కేంద్రానికి చెందినవారు 36,000 రు ఆస్తి ఈ సంఘానికి అప్పగించబడినది.

శ్రీకాకుళం జిల్లాలో స్వతంత్ర పార్టీ ప్రచారం

హైదరాబాదు, నవంబర్ 6

శ్రీకాకుళం జిల్లా స్వతంత్ర పార్టీ ఎన్నికల సంఘం పక్షాన పాలాడు, తెరాం రాజాం మొదలైన చోట్ల సభలు జరిపి పార్టీ లక్ష్యాలను వివరించారు.

శ్రీ గొతు లచ్చన్న. యం. యస్. ఎ శ్రీ పడసూరి నాయుడు యం యల్. సి. యీ సభలలో ప్రసంగించారు.

వాగన్ల సప్లయి ఎక్కువ చెయ్యాలి

పశ్చిమ ఆహారమండలం మంత్రుల విజ్ఞప్తి

బోధన్, నవంబర్ 6

కొత్తగా రూపొందించిన పట్టిను ఆహార మండలం మంత్రుల సమావేశంలో మధ్య ప్రదేశ్‌నుంచి గుజరాత్, మహారాష్ట్రలకు ఆహారధాన్యాలు విరివిగా సరఫరా చేసుకోడానికి వీలుగా వచ్చే పండలకాలంలో వాగన్లు యితోధికంగా సప్లయి చేయాలని కేంద్రప్రభుత్వాన్ని కోరాం. వాగన్ సప్లయి సమర్థంగా నెలసరిగా జరుగుతూండాలనికూడా మేము కోరాం. ఈ విషయమై కేంద్రప్రభుత్వాన్ని తరిగి చర్చలనిందిగా మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని కో

మతపక్షాలకు నేడు తావు లేదు

శ్రీ అశోకమెహతా ఉద్ఘాటన

కృపలాని ఎక్కడ పోటీచేసినా బలపరుస్తామని ప్రకటన

ట్రివేండ్రం, నవంబరు 6

గతంలో ఒక పీడగాఉన్న మతపక్షాలు నేడు ప్రజాదరణంగా పరిణమించవచ్చునని ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ అశోక మెహతా నేడిక్కడ విలేకరుల గోష్ఠిలో అన్నారు.

నేటి పరిస్థితులను ముస్లింలీగ్‌లో ఉన్న పోరదులు గుర్తించాలని ఆయన ముస్లిం లీగ్ నుద్దేశించి విజ్ఞప్తిచేస్తూ, దేశంలో మతపక్షాలకు తావులేదన్నారు.

మతరహిత సాంఘిక వ్యవస్థ నిర్మాణానికి కేరళలోని ముస్లింలీగ్‌ఒక కార్యక్రమాన్ని రూపొందించి, నాయకత్వం చేపట్టడానికి తయారయితే అందరికీ గర్వకారణం కాగలదన్నారు.

కృపమసీకి లాభదాయకం

కేరళలో మిగతా ప్రజాసోషలిస్టు పార్టీకి ఇతర చోట్ల ఎక్కడా ఎన్నికల పొత్తు లేదన్నారు.

అదార్య కృపలానీకి ప్రజాసోషలిస్టుపార్టీ మద్దతును ప్రస్తావించి, కృపలానీ స్వతంత్ర అభ్యర్థిని. ఆయన ఎక్కడ పోటీచేసినా తమపార్టీ ఆయనను బలపరచగలదని అన్నారు.

ప్రధాని నెహ్రూ యీ ఒప్పందాన్ని "బ్రియోకా"తో పోల్చిన విషయాన్ని ఆయన దృష్టికితేగా, ఇది "బ్రియోకా" లేదనీ, అయితే శక్తుల సమ్మేళనమని కృపానీ మే సమాధాన మిచ్చారనీఅన్నారు శ్రీ మెహతా.

పార్టీలిహ్నంకాని పార్టీ వ జాతికాని లేక ఏపార్టీ క్రియాశీలతను లోబడవలసిన అవసరంలేని స్వతంత్రజ్ఞి అనేక పార్టీలు బలపరచవచ్చునా.

రొడీషియా సమస్యలపై బ్రిటన్ మంత్రులతో వెలన్‌స్కీ చర్చలు

లండన్, నవంబర్ 6

రొడీషియా, న్యాసాలాండ్ ఫెడరేషన్ సమస్యలపై ప్రధాని రాయ్‌వెలన్‌స్కీ పేడిక్కడ బ్రిటిష్ కులస కాశా మంత్రి రెజినాల్డ్ మాడ్‌లింగ్‌తో చర్చలు ప్రారంభించారు.

ఇటీవల రొడీషియాలో తీవ్ర కల్లోలాలు జరిగి తీసిన. వివాదాస్పదమైన రాజ్యాంగ సమస్యలపై కూడా వారు చర్చించారట.

వెలన్‌స్కీ బ్రిటన్ హోం శాఖా మంత్రి ఆర్. బి. బట్లర్‌తో కూడా నేడు చర్చలు జరుపుతారు. రేపు ఆయన ప్రధాని హాక్మిలన్‌ను కలుసుకుంటారు.

బ్రిటన్‌లో కెన్యాప్రతినిధి వర్గం

జోమో కెన్యాటా నాయకత్వం

లండన్, నవంబరు 6

కమానాయకుడు శ్రీ జోమో కెన్యాటా నాయకత్వాన కెన్యాప్రతినిధి వర్గం ఒకటి ఆకస్మికంగా ఇక్కడికి వచ్చారు.

వలసదేశాల కార్యదర్శి శ్రీ రెజినాల్డ్ మాడ్లింగ్‌తో ఆత్యవసర సంభాషణలు జరిపేందుకై వారిక్కడికి వచ్చారు. ఈ ఏడాదిలోగా కొత్త రాజ్యాంగ సమాలోచనలు జరపాలని కోరేందుకు వీరు వచ్చారు. వచ్చే ఎడాదిలో కాని ఇవి జరగవని మాడ్లింగ్ సూచించటంవల్ల యీ ఏడాదే ఇవి జరగాలని ఒత్తిడి తెస్తున్నారు వారు.

14 ఏండ్ల తరువాత కెన్యాటా ఇక్కడికి రావడం ఇదే ప్రథమం. తొమ్మిదేండ్ల శిక్ష అనుభవించిన పిమ్మట ఇటీవలే ఆయనను విడుదల చేశారు.

ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్

హైదరాబాదు, నవంబరు 6

ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిలకు గత శుక్రవారం జరిగిన ఎన్నికలలో యీ క్రింది వారు ఎన్నికైనారు.

శ్రీయుతులు కె. మాధవరెడ్డి, కె. రామచంద్రరావు వి. టి. కృష్ణమూర్తి, రామకృష్ణరావు బిందాల్కర్, పోలిశెట్టి రామసంగ్రరావు పి. సి. రెడ్డి, ఎస్. వి. రామాంపు మూల కొండారెడ్డి, రమేష్ చంద్రశర్మ, జి. కృష్ణమూర్తి శివకుమార్ శాస్త్రి, కె. శేషు, శివరాంశాస్త్రి, రాధాకృష్ణ, నేవి, హమీద్ అలి, ఉస్మాని, యం. యస్. యస్. రాఘవన్ యన్. వి యల్ నరసింహారావు. అల్లాటి సుబ్బస్వామి. కాలా పరమేశ్వరరావు, శ్రీమతి సీతా మహాలక్ష్మమ్మ.

లిటిగేటింగు ఆఫీసరు శ్రీ వెంకటేశ్వరరావు నిన్న ఫలితాలను ప్రకటించారు.

అడ్వకేట్ జనరలీ శ్రీ టి నరసరాజు బార్ కౌన్సిల్‌లో అధికార రీత్యా (ఎక్స్ అఫిషియో) సభ్యుడు.

ఈ కౌన్సిల్ అధ్యక్ష, ఉపాధ్యక్షులను అఖిల భారత బార్ కౌన్సిలు ప్రతినిధిని యీ 20 మందిలో నుంచి త్వరలోనే ఎన్నుకొంటారు.

పంచాయతీరాజ్ వార్షికోత్సవాలు

తిరువళ, నవంబర్ 6

పంచాయతీరాజ్ ద్వితీయ వార్షికోత్సవాలు యీ నెల 3 న జిల్లా పరిషత్తు బహుమార్గ సాధక పాఠశాలలో జిల్లా కలెక్టరు శ్రీ బి. కె. రావు అధ్యక్షతన జరిగాయి.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎ బలరామిరెడ్డి అతిథులకు స్వాగతం చెబుతూ జిల్లా పరిషత్తు కొనసాగించిన కార్యక్రమాలను వివరించారు.

జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ కె. సత్యనారాయణరావు సందేశాలు చదివారు.

శ్రీ ఆర్. బి. రామకృష్ణం రాజు యం యల్. ఎ, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ కె రామసా మిఅయ్యంగార్ శ్రీ బి. కె. రావు మున్నగువారు ప్రసంగించారు. శ్రీ బి. కె. రావు బహుమతులు పంచిపెట్టారు.

* * *

కిర్నూలులో

కిర్నూల్, నవంబరు 6

పంచాయతీ వార్షికోత్సవ సందర్భాన జిల్లా పరిషత్ భవన ఆవరణలో జరిగిన బహిరంగ సభకు కలెక్టరు శ్రీ గుండాస్ అధ్యక్షత వహించారు.

ఈసందర్భంలో జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీనరసింగరావు తమ ప్రసంగంలో పరిషత్ సాధించిన విజయాలను వివరించారు. ప్రజాశిక్షణాసంస్థ పంచిపనిసందేశాన్ని శ్రీ బి. గోవిందరెడ్డి చదివారు.

ఒక గుమాస్తాను కొలువు మీ జూడబేసే అధికారం కూడా పరిషత్ అధ్యక్షునికి లేదని ఇలాంటి దురదృష్టవిధానం పోవాలని పరిషత్ అధ్యక్షుడు శ్రీ వి జయభాస్కర రెడ్డి అన్నారు.

కిర్నూలు ఉపాధ్యాయ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బి లక్ష్మీనారాయణరావు ఉపాధ్యాయ శ్రీ రు శ్రీ యం. సుబ్బారెడ్డి, మహిళా కళాశాల ప్రిన్సిపాల్‌కు మారినలే నియర్. శాసన సభ్యుడు శ్రీ ఎస్ కె లింగం, ప్రొబేషనరీ డిప్యూటీ కలక్టరు శ్రీ గిలానీలు కూడా ప్రసంగించారు.

శ్రీమతి సరస్వతీ గురుదాస్ బహుమతుల ప్రదానం చేశారు. శ్రీ యం కృష్ణమాచారి వందన సమర్పణచేశారు.

సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జరిగాయి.

* * *

కరీంనగరులో

పంచాయతీరాజ్ ఆనగా ఆ పరణలో వ్యక్తిస్వామ్యం అవ ద్వితీయ పంచాయతీరాజ్ వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ శ్రీ యం. రంగారావు యం. ఏ. ఉద్బోధించారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జె చొక్కారావు పంచాయతీరాజ్ విజయంలో అధికార్లు, అనధికార్ల పాత్రలను వివరించారు.

ప్రజాస్వామ్యం ఊ జిల్లాకొక పాఠశాలను వాడను మంజూరు చేసింది. వక్తలు తదితర ధనవంతులు ముందుకువచ్చి పెట్టుబడి పెట్టాలని కోరారు.

జిల్లా కలెక్టరు శ్రీ సయ్యద్ ముక్తల హసన్ జపీ అధ్యక్షత వహించారు.

పరిషత్తు కార్యదర్శి మహ్మద్ జనుద్దీన్ ప్రసంగించారు.

* * *

ఆదిలాబాద్

ఆదిలాబాద్‌లో పంచాయతీరాజ్ ఉత్సవాలు జయప్రదంగా జరిగాయి. జిల్లా కలెక్టరు శ్రీ జి. డి. ఖరేషి, పంచాయతిసమితి అధ్యక్షుడు శ్రీ విఠలరావు. తదితరులు ప్రసంగించారు. నుంకాజి గ్రామంలో ఒక ప్రదర్శనకూడా ఏర్పాటు చేశారు.

* * *

వనపర్తి

వనపర్తి పంచాయతీ సమితి అధ్వర్యాన పంచాయతీరాజ్ ద్వితీయ వార్షికోత్సవాలు జరిగాయి.

అమదబకుల్, గుర్జుడపు, వడెవర్ పెద్దగూడెం, రంగాపూర్, అయ్యవారపల్లి శ్రీ రంగాపూరు, పెద్దేరు మొదలైన గ్రామాలలో పి. డబ్లు. డి. రోడ్డును, కిటపుతూ, రోడ్డును నిర్మించారు. ప్రజలు ఈ పద్నాలో పగాన్ని భరించారు.

పెద్దేపు గ్రామంలో ఒక పశువైద్య కేంద్రాన్ని ప్రారంభించారు. దీనికలోపు పశువులను గ్రామస్థులే భరిస్తారు.

కిన్నెర గ్రామవాసి శ్రీ కాయిరెడ్డి ముస్సావు ఎకరం భూమి విద్యత ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికై విరాళ మిచ్చారు.

మిరాస్‌పల్లి గ్రామవాసి శ్రీ శివారెడ్డి తమ గ్రామంలో పాఠశాల భవనానికై ఒక ఆర ఎకరాన్ని విరాళంగా ఇచ్చారు.

ఘనాలో రాణి పర్యటన

యథాప్రకారం కొనసాగ గలదని అధికారవర్గాల ధృవీకరణ

లండన్, నవంబరు 6

ఇటీవలలో విడ్డయించినట్లుగానే ఎలిజబెత్ రాణి గుడ్ వారంనాడు ఘనాసందర్శనకు బయలుదేర గలదనీ, కార్యక్రమంలో మార్పేమీలేదని అధికార ఘనా వర్గాలలో నేడు ధృవీకరించారు.

అంతా సక్రమంగానే ఉన్నట్లు నేటి ఉదయం ఒక ఘనా వర్తమానిది అన్నారు.

కానీవెల్లు వ్యవహారాల కార్యదర్శి శ్రీ డంకన్‌శాండీస్ నేడు అధ్యక్షుడు ఎన్ క్రుమాను కలుసుకొన్నారు. రేపు రాణి ప్రయాణంచేసే మార్గం పర్యటించి పరిశీలిస్తారు.

నేడు ఎన్‌క్రుమా, డంకన్‌శాండీస్ 25 నిమిషాలు చర్చించారు.

అక్రాలో రక్షణ చర్యలు తీసుకొన్నారు. అనేకమంది స్త్రీలు నిన్నటి బాంబుప్రేలుళ్ల సంఘటనలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు చేశారు.

అమెరికాలో భారతీయ నృత్య ప్రదర్శనాలు

లాస్‌ఏంజిలిస్, నవంబరు 6

విఖ్యాత భారతీయ నాట్యప్రదర్శన బృందంతో నాట్యాచార్య కోరాడ నరసింహారావు శ్రీమతి యింద్రాణి రెహమాన్ ఖాన్ ప్రాన్సిస్కోలో లాస్‌ఏంజిలిస్‌లో మరియు హాలివుడ్ నగరాలలో కూచిపూడి నాట్య ప్రదర్శనం ఇచ్చారు.

ఖాన్‌ఫ్రాన్సిస్కోనగర మేయర్ శ్రీ యల్. యస్. బ్రౌన్ నాట్య ప్రదర్శనములకు అధ్యక్షత వహించారు. ప్రదర్శనములలో శ్రీ కొరాడ దశావతార నృత్యం ప్రహ్లాద చరిత్ర, యక్షగానం, శివతాండవ నృత్యములను శ్రీమతి యింద్రాణి చేసిన మండూక శబ్దం, భామకలాపములు, ఒడిస్సీ నృత్యములు ప్రేక్షకులను మిక్కిలి ఆకర్షించాయి.

హాలివుడ్‌లో రాయిన్ ఆడిటోరియంలో శ్రీమతి యింద్రాణి, శ్రీ కోరాడలకు 20 ఎస్ పాక్సు సెంచరీ సంస్థవారు స్వాగతం ఇచ్చారు. తదనంతరం కూచిపూడి నాట్య ప్రదర్శనములు జరిగాయి.

లాస్ ఏంజిలిస్ సిటీ మ్యూజిక్ హాలులో శ్రీ కోరాడ, శ్రీమతి యింద్రాణిలు నాట్య ప్రదర్శనాలిచ్చారు.

కేన్నెడీ, నెహ్రూల సమక్షంలో

భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అమెరికా వచ్చినప్పుడు నవంబర్ 9న ఇక్కడి భారత రాయబార కార్యాలయంలో అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్. ఎఫ్. కెన్నెడీ భారత ప్రధాని పండిట్ నెహ్రూగౌరవార్థంభారతీయ నాట్యప్రదర్శనములు శ్రీమతి ఇంద్రాణి రహమాన్ శ్రీ కోరాడ బృందంవారిని ఏర్పాటు చేయబడినవి. ఈ సందర్భంలో కూచిపూడి పద్ధతిలో దశావతార నృత్యం, ప్రహ్లాద చరిత్ర నృత్యాలను శ్రీ కోరాడ; మండూక శబ్దం శ్రీమతి యింద్రాణి ప్రదర్శిస్తారు.

(స్వ. వి.)

కళాశాల దినోత్సవం

ప్రజాళికా వారోత్సవాల సందర్భంలో ఏర్పాటు

నల్గొండ, నవంబరు 6

ప్రజాళికా వారోత్సవాల సందర్భంలో పాఠశాలలు. కళాశాల దినోత్సవం జరిగింది. ఇక్కడి నాగార్జున సాగర్ కళాశాలలో యీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాలు శ్రీ పి. పి. అస్సన నత కర్యక్షత వహించారు.

పౌర సంబంధాల అధికారి శ్రీ పి. వి. నరసింహారెడ్డి స్వాగతం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లోని మూడు విశ్వవిద్యాలయాల విద్యార్థులను వ్యాసలచన, వక్తృత్వ పోటీలు ఏర్పాటు చేయటం యీ ఏడాది ప్రజాళిక వారోత్సవాలలోని కొత్త అంశమని శ్రీ నరసింహారెడ్డి అన్నారు.

ప్రతి గ్రామవాసికి సహకార పాఠశాల గ్రామపంచాయితీ ఉండాలని శ్రీ యం. నారాయణరెడ్డి, అడ్వకేట్ అన్నారు.

ఇంగ్లీషు వక్తృత్వ పోటీలో ప్రజాళికలో ఆనే విద్యార్థి ప్రథమశ్రేణిలో ఎన్నికైనారు. మహ్మద్ అలి ద్వితీయ శ్రేణిలో ఎన్నికైనారు. తెలుగు వక్తృత్వ పోటీలో శ్రీ వి. భాస్కరరావు ప్రథమునుగాను పి యస్వేశ్వర శాస్త్రి ద్వితీయునుగాను ఎన్నికైనారు.

ఇతర పార్టీలపట్ల ముస్లింలీగ్ వైఖరి

విలేకరుల గోష్ఠిలో శ్రీ బఫాకితంగల్ వివరణ

ట్రివేండ్రం, నవంబరు 6

రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్, ప్రజాసోషలిస్టుపార్టీలు ముస్లిం లీగ్‌పట్ల ఎలాంటి వైఖరిని ప్రదర్శిస్తున్నాయో అలాంటి వైఖరినే ముస్లింలీగ్‌కూడా ఆపార్టీలపట్ల ప్రదర్శించగలదని కేరళ ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ బఫాకితంగల్ అన్నారు

శ్రీ అశోక్ మెహతాతో చర్చల అనంతరం శ్రీ తంగల్ విలేకరులతో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

ఈ నాయకులిద్దరూ తాము చర్చించిన విషయాలను వివరించడానికి నిరాకరించారు

ముస్లిం లీగ్ తన రాజకీయాలను వదిలివుకోదం కాదు, వేషు మార్చుకోదం కాదు జరగనిని శ్రీ తంగల్ అన్నారు.

అయితే అధికారం ముస్లింలీగ్ పక్షాలను ఎన్నికలలో నిలబెట్టడమా లేక స్వతంత్రులను నిలబెట్టడమా లేక ఇతర స్వతంత్రులను బలపరిచడమా అనేది నిర్ణయించుకోలేదన్నారు

కొజికోడ్ నవంబరు 9న జరిగే సమావేశంలో యీ విషయమై నిర్ణయిస్తామన్నారు.

1952, 1957, 1960 లలో లీగ్ మూడు పథకాలను అవలంబించిందన్నారు. 1957 లో లీగ్ కాంగ్రెస్, కమ్యూనిస్టులను, పి. యస్. పి. సహాయంతో ఎదిరించి ది. 1960 లో కాంగ్రెస్, పి యస్ పి. ల సహాయంతో కమ్యూనిస్టులను ఎదిరించింది.

ఈ మూడు మార్గాలు 1962 లో కూడా అనుసరించడానికి సిద్ధగా ఉన్నామన్నారాయన.

కమ్యూనిస్టుపార్టీతో ఎలాంటి పొత్తు లీగ్ కుదుర్చుకోదని స్పష్టం చేశారు.

అంతర్ కళాశాల ఉర్దూ సంఘం

హైదరాబాద్, నవంబరు 6

ఉస్మానియా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాల ఉర్దూ సంఘం ఒక దానిని ఏర్పాటుచేశారు ఉర్దూ భాషను ప్రోత్సహించేందుకు యీ సంఘం ఏర్పాటయింది.

ఈ కార్యక్రమ వారిని యీ సంఘానికి ఎన్నుకొన్నారు. అధ్యక్షుడు: మీర్ ఫేజుద్దీన్ అలి, ఉపాధ్యక్షులు: మీర్ అజంఅలి రజ్వీ; ప్రధాన కార్యదర్శి మహ్మద్ కమిర్ సంయుక్త కార్యదర్శి: కుమారి విలోక్ బగ్గా, వీరంతా వివిధ కళాశాలలకు చెందిన వారు.

ఐరోపా ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ చేరిక

కామన్‌వెల్తు దేశాలకు భంగం కలగదని శ్రీ రోలండ్ హార్మన్

హైదరాబాద్, నవంబరు 6

యూరపియన్ ఉమ్మడి మార్కెట్‌లో చేరబోయే ముందు, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ కామన్‌వెల్తు దేశాల రేటును నుండి తమనింద గలదని తనకు విశ్వాసం ఉన్నదని 'డైలీ మిర్రర్' సంపాదకుడు శ్రీ రోలండ్ హార్మన్ అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని బర్సరిను విద్యార్థుల సభలో ఆయన ప్రసంగించారు. బ్రిటిష్ పోటీకి బ్రిటిష్ పరిశ్రమలు 20 లేక 30 శాతం పన్ను తట్టుకోవలసి ఉంటుందన్నారాయన.

బ్రిటన్‌లో భారతదేశానికున్న వ్యాపారాన్ని ప్రస్తావించి, భారతదేశ విదేశాంగ వ్యాపారంలో అధికభాగం బ్రిటన్‌తోనే జరుగుతున్న దన్నారు. ఇప్పుడు అనేక కారణాలవల్ల అమెరికా, ఎక్కువ జర్మనీలు కూడా యీ వ్యాపారాన్ని సాగిస్తున్నాయన్నారు.

విద్యార్థుల ప్రశ్నలకు హార్మన్ సమాధానమిచ్చారు

అదేలా ప్రభుత్వానికి మరో క్లిష్టసమస్య

కటాంగా విలీనం జరగని పక్షంలో విడిపోగలమని కిపూరాష్ట్రం హెచ్చరిక

లియోపాల్డ్ విలీ, నవంబరు 6

కటాంగా రాష్ట్ర స్వతంత్ర ప్రతిపత్తి రద్దుగాని పక్షంలో తాము కూడా స్వాతంత్ర్యాన్ని ప్రకటించ గలమని కిపూ రాష్ట్రం కాంగో ప్రభుత్వానికి హెచ్చరిక చేయటంతో కాంగోలోని సంక్షోభకర పరిస్థితి మరింత తీవ్రమైనది.

తమ కోర్కెలను వివరిస్తూ ఒక వినతి పత్రాన్ని సమర్పించే నిమిత్తం కిపూ రాష్ట్ర ప్రతినిధులు గత వారాంతంలో బుకావు నుంచి ఇక్కడికి వచ్చారు.

కటాంగా విమాన దారులకు గురైన కనె పరిస్థితులలో ఎడుపూవద్ద మొబుటు పైకుట్రలు తిరుగుబాటు జరిపినట్లు సమితి కార్యాలయం ప్రకటించింది. కల్లోలమైన లుబవా నుంచి 131 మంది తిరుగుబాటు నాయకులను సమితి విమాన విమానాలలో ఎగిసి బట్టిబిల్లాలతో లియోపాల్డ్‌విల్లకు తీసుకువచ్చి స్థానిక శాంతి, ఐక్యతల నిర్వహణకు చర్యలు తీసుకొన్నట్లు సమితి అధికారులు ప్రకటించారు. (పి. టి. ఐ.)

బర్మా ప్రధాని ఉను పాకిస్తాన్ పర్యటన వాయిదా

లావోస్, నవంబర్ 6

"అనివార్యమైన కారణాలవల్ల బర్మా ప్రధాని ఉను రేపటినుంచి ప్రారంభం కావలసి ఉన్న పాకిస్తాన్ పర్యటనను వాయిదా వేసుకొన్నారు.

ఈ విద్యాన్ని తెలుపుతూ ప్రధాని ఉను పాకిస్తాన్ అధ్యక్షునికి ఒక లేఖను పంపారు త్వరలోనే తాను పాకిస్తానను సందర్శించగలనని ఉను ఆ లేఖలో పేర్కొన్నారు.

ఉథట్ ఎన్నికపట్ల హర్షం

రంగూన్: ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శిగా ఉథట్ ఎన్నిక కావటం పట్ల బర్మా ప్రజలు ఉను నేడిక్కడ తమ హర్షాన్ని ప్రకటించారు. (పి. టి. ఐ.)

శాస్త్రీయపద్ధతిలో ఆహారోత్పత్తి

శ్రీ యన్. రామచంద్రారెడ్డి, వ్యవసాయ మంత్రి

ఆహారోత్పత్తి అన్నదే చాలా యిబ్బందులతో కూడుకున్న పని. దానిని సులభసాధ్యం చేయడానికి అనాదిగా మానవుడు మార్గాలను అన్వేషిస్తున్నాడు. వెనుకటివలె గాక ఈ నాడు వ్యవసాయరంగంలో విజ్ఞాన శాస్త్ర ప్రభావం ప్రబలంగా కనిపిస్తున్నది. శాస్త్రవేత్తలు పరిశోధనలు చేసి కొత్త రకాలు ఎరువులు పురుగుమందులు కనుగొంటున్నారు. ఇవి ఉత్పత్తిని పెంచి ఆహారపు కొరతను తీర్చగలవని ఆశిస్తున్నారు. ఇవి ఆచరణలో ఎంతవరకు సఫలమవుతాయో కాలమే నిర్ణయించవలసి ఉంటుంది. ఇటీవల ఆహారపు కొరత ఎక్కువగా ఉన్నదనీ, ఆహారపు ధరలు పెరిగాయనీ, ఆహారపు పంటల ఉత్పత్తి పెంచడానికి ప్రభుత్వం ఎన్నో పథకాలు రచించి అమలుపరుస్తున్నదనీ ఆ పథకాలు ఫలితాలు ఇవ్వడం లేదనీ ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయాలన్నీ ఆలోచించి ఆహారపు ఉత్పత్తి పెంచడానికి ఆధునిక పద్ధతులు అవలంబించడం అవసరమని ప్రభుత్వం భావించి ఆ దిశగా కృషి చేస్తోంది. ఆధునిక పద్ధతులు అవలంబించడం వల్ల ఆహారపు ఉత్పత్తి పెంచడం గురించి ఆలోచ

కేరళ మిశ్రమ ప్రభుత్వ విచ్ఛిత్తికి కాంగ్రెసు కృషి

—:(o):—

ముఖ్యమంత్రి శ్రీ తానుపిళ్లే విమర్శ

తిరువేంద్రం, నవంబరు 6

కేరళ రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజాస్వామిక సంకీర్ణ ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఎలం కులం పి.నన్నపిళ్లై నిన్న సాయంత్రం ఆరోపించారు.

అదేసభలో అఖిలభారత ప్రజాసోషలిస్టు పార్టీ చైర్మన్ శ్రీ అశోక్ మెహతా మాట్లాడుతూ ప్రజాస్వామ్యం సమస్యలను లగ్నం చేయుటలో గతంలో కాంగ్రెసు పేరొందియున్నదని. ఇలాంటి ఐక్యతనిచ్చిన కారణం ప్రపంచంలో మరెక్కడా కానరాదని శ్రీ మెహతా విమర్శించారు.

మంత్రివర్గ నిర్వహణ దుస్సాధ్యమయ్యేటట్లుగా కాంగ్రెస్ ప్రవర్తిస్తే రాష్ట్రపతి పాలన తాను రాదేమో యీ సభలోనే అని సభలో శ్రీ నంబూరి తాను విశ్లేషకుడేనని.

ప్రజాసోషలిస్టుల ప్రదర్శనం

తిరువేంద్రం, నవంబరు 6

త్రివేంద్రం జిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ మహాసభ పలంగా ఒక ప్రహాండమైన ఊరేగింపు నిన్న సాయంత్రం జరిగింది. మూడు వేళ్ళ పొడవునా యీ ఊరేగింపు ఒక కేంద్రమునుండి మరొక కేంద్రమునకు వ్యాపించి ఎటి ది కొట్టరాష్ట్రంలో ప్రజాసోషలిస్టుపార్టీ పరిస్థితులపై ఆధ్యక్ష శ్రీ ఎలం కులం పి.జీవరెడ్డి గావించిన ప్రకటనకు యీ ప్రదర్శన ఒక జవాబుగా ప్రజాసోషలిస్టు వర్గాల అభిప్రాయం ఊరేగింపు అనంతరం శ్రీ అశోక్ మెహతా అధ్యక్షతన ప్రహాండమైన బహిరంగసభ జరిగింది.

అవనిగడ్డ వాటర్ వర్క్సు

అవనిగడ్డ, నవంబరు 6

అవనిగడ్డ వాటర్ వర్క్సు పథకము ఆరోజు ఉదయము పామర్రు నియోజకవర్గ శ్రీ మండలి వెంకటకృష్ణారావు శంకుస్థాపన చేశారు.

వందయతి అధ్యక్షులు శ్రీ అన్నపరెడ్డి సత్యనారాయణ ప్రాగతికి వివరించారు. కమలాభివృద్ధి అధికారి శ్రీ ప్రభాకరరావు అధ్యక్షత వహించారు. తహశీల్దారు శ్రీ వంజీవరావు శ్రీ ఎ వీరభద్రరావు శ్రీ వేమూరి నారాయణమూర్తి అవనిగడ్డలో. పిడి సర్పంచ పథకము ఏర్పాటుచేస్తున్నందుకు హర్షాన్ని తెలుపుతూ ప్రసంగించారు. వందయతి అధ్యక్షులు శ్రీ సత్యనారాయణ ప్రకటించుచూ ప్రస్తుతము దీనివల్ల 12 వేలకు త్రాగునీరు అందుతుందనీ దీనివల్ల 20 వేలకు ఉపకారం చేసే విషయం పరిశీలనలో నున్నదని తెలిపారు.

శ్రీ కృష్ణారావు మాటాడుతూ అవనిగడ్డ అభివృద్ధికి యీ పథకము మరొక పెద్దపాత్రవేస్తే పథకముకూడా అమలు జరుపుతూ ప్రజలనీ పెంచిన అన్నారు. సమైక్యంగా వల్లభ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా కోరారు.

కరీంనగర్ గ్రంథాలయ కార్యవర్గ సమావేశం

కరీంనగర్, నవంబర్ 6

జిల్లా గ్రంథాలయ సంఘ కార్యవర్గ సమావేశం శ్రీ వి వేంకట రామారావు అధ్యక్షతన గత నెల 29వ తేదీ జరిగింది. జిల్లాలో గ్రంథాలయ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం చేయవలసిందిగ సంఘాభివృద్ధి సమితి, వివిధ వర్గాల సంఘాల అధికారులను కోరుతూ వారికి తీర్మానం చేశారు.

వర్గాలకు సాహిత్యాన్ని ఎప్పటికప్పుడు గ్రంథాలయానికి అందించి వలసిందిగా ప్రజల వద్దకు అధికారిని కోరారు.

విశ్వకవి విరచించిన పిల్లలయంత్రపు పాలను గ్రంథాలయ వ్యాప్తికోసం వాడుకోవాలని నిర్ణయించారు.

మార్కెట్ అధికార బృందం పర్యటన

వరంగల్ నవంబరు 6

వరంగల్ క్రమబద్ధమైన మార్కెట్ విధానాన్ని పరిశీలించే నిమిత్తం మద్రాసు, మైసూరు, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, ఆంధ్ర ప్రదేశ్‌లలోని మార్కెట్ సూపరింటెండెంట్లూ, కార్యదర్శులూ మొత్తం 31 మంది ఇక్కడకు వచ్చారు. హైదరాబాద్ మార్కెటింగ్ ఆఫీసరు శ్రీ టి. వేంకటరత్నం ఈ బృందానికి నాయకత్వం వహించారు.

వరంగల్ మార్కెట్ స్థితిగతులను శ్రీ టి. చక్రపాణి బృందం వారికి వివరించారు. వరంగల్ మార్కెట్ సంఘం సాధించిన విజయాలను సంఘ అధ్యక్షులు శ్రీ ఆర్ మృత్యుంజయలింగం తెలిపారు.

వ్యవసాయోత్పత్తి నిల్వకు ఈ జిల్లాలో గిడ్డంగులను నిర్మించారనీ, దీని వల్ల వ్యవసాయదారులకు ఎంతో మేలు చేకూరిందనీ ఈ శాఖాధికారి శ్రీధరులు చెప్పారు.

కమ్యూనిస్టు దౌర్జన్యాలు

ఖమ్మం, నవంబరు 6

ఖమ్మం జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా దిగువ ప్రకటన చేస్తున్నారు.

ఇటీవల గార్ల వద్దనుండి కమ్యూనిస్టులు తమ మున్సిఫ్ అధికారాన్ని పునస్కరించుకొని 14 సంవత్సరాలు నుండి యుద్ధపుగా ఎగురుతున్న కాంగ్రెస్ త్రివర్ణ పతాకాన్ని బలవంతంగా తీసివేశారు. అది ప్రజాస్వామ్య స్వేచ్ఛాహక్కులకు శాంతి భద్రతలకు భంగకరం. కాంగ్రెస్ కార్యకర్తలపై అత్యాచారాలు తలపడుట మరల కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటిపై వెళ్ళి దౌర్జన్యచర్యలు పూనుకొనడం ఇలాంటి సంఘటనలు ఎన్నో జరగనున్నాయి.

పోలీసు పోలీసులుకూడా మద్దతుగా నిలవడం జరుగుతుంటే తీవ్రమైనదిగా తోచనియం.

ప్రభుత్వం వెంటనే ఈ పరిస్థితులను గురించి సవాలు జరపాలి తగుచర్యలు గైకొనవలసిందిగా కోరుచున్నాము.

మధురైలో అమెరికన్ కళాశాలవిద్యార్థులసమ్మె

సంఘర్షణల నివారణకు పోలీసు బందోబస్తు

మధుర నవంబర్ 6

స్థానిక అమెరికన్ కళాశాల విద్యార్థుల సమ్మె పతాకంగా ఎగురుతోంది. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

మద్రాసు విద్యా మంత్రి శ్రీ మబ్రహ్మణ్యం ఇక్కడికి వచ్చిన సందర్భంలో కళాశాల ప్రిన్సిపాలు ఆయనను కలుసుకొని సమ్మె పరిస్థితులను వివరించారు.

కళాశాల గుమాస్తాలు కొందరు విద్యార్థి సంఘ కార్యదర్శి పట్ల అమర్యాదగా ప్రవర్తించడంతో విరసనగా విద్యార్థులు గత నెల 28వ తేదీ నుంచి తరగతులకు హాజరు కావటంలేదు. గుమాస్తాలు క్షమాపణ కోరుకునేవరకు సమ్మె సాగిస్తామని విద్యార్థులు అంటున్నారు.

దొంగ పాస్‌పోర్టు దారుల ముఠా అరెస్టు

రావల్పిండి, నవంబరు 6

దొంగ సంతకాలుగల నకిలీ పాస్ పోర్టులతో పాకిస్తాన్‌లో ప్రవేశించిన 23 మంది ముఠాను కరాచీ పోలీసులు నిన్న అరెస్టుచేశారు. వీరందరూ ఇక్కడ హోటల్లో బసచేశారు.

టాంగ్‌వీకా, ఫెకి వలసరాజ్యాలనుంచి ఈ పాస్‌పోర్టులొందిన యునైటెడ్ కింగ్‌డంకు చెందినట్టి మరికొందరు పాకిస్తాన్, బహామాస్‌లో కనిపించినట్లు వీరు పాకిస్తాన్‌లో ప్రవేశించారట.

శిక్షణాతీతికి చెందిన వీరు మహమ్మదీయ పేర్లతో చలామణి అవుతున్నారట.

స్టాలిన్‌లో ఎంతోమార్పు, మానవత వుండేది

ఫ్రెంచి టెలివిజన్‌లో స్టాలిన్ సోదరుని ప్రకటన

పారిస్, నవంబరు 5

రష్యా మాజీ ప్రధాని జోసెఫ్ స్టాలిన్ సోదరుడు ఫ్రెంచి టెలివిజన్‌లో నేడొక ఆత్మాత్మకమైన ప్రకటన చేశారు.

ఆయన ఇలా అన్నారు: నా సోదరుడు స్టాలిన్ అనే పేరుమీదుగా ఉరితీతకుదాయ్యుడై వుండకపోయినట్లయితే అయినా ఆయనలో ఎంతో మానవత వుండేది. గాయపడిన పక్షులను చూసి ఎంతో కలతచెందేవారు.

స్టాలిన్ సోదరుడు 1908 నుంచీ పారిస్‌లో వుంటున్నారు.

అయితే ఆయన పిడికిలిలోనే విమానం ఏర్పరచుకొని రష్యాకు తిరిగి వెళ్ళకుండా వుండడానికిగల కారణాలను మాత్రం వెల్లడించలేదు.

స్టాలిన్ సోదరుని పేరునుకాని లేదా ప్రస్తుత వృత్తినికాని వెల్లడించడానికి టెలివిజన్ సంస్థవారు నిరాకరించారు.

222 శాసనసభా స్థానాలకు పోటీచేయడానికి

మహారాష్ట్రసమితి తీర్మానం

బొంబాయి నవంబరు 6

వచ్చే ఎన్నికలలో మహారాష్ట్రలోని 238 శాసన సభాస్థానాలల్లో 222 స్థానాలకు పార్టీ పరంగా పోటీ చేయడానికి సంయుక్త మహారాష్ట్ర సమితి నిర్ణయించింది.

కమ్యూనిస్టులు, రిపబ్లికన్లు, హిందూ మహాసభ పార్టీలు పార్టీ పరంగా ఇక్కడ సమావేశమై ఈ ప్రకటన చేసినట్లు ప్రజాసోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్ర పార్టీలు ఈ సమితిలో చేరలేదు.

ఈ సమితి తరపున పోటీ చేయనున్న అభ్యర్థుల పేర్లనుకూడా ఇంకా ప్రకటించలేదు.

కమ్యూనిస్టునాయకులు శ్రీ ఎస్ ఎ డాంగే తన, నంగి పరిస్థితి మన్నిన మన్నిబోలాయనుండి తిరిగి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు.

మహారాష్ట్రలో గోవా అంతర్భాగం

సంయుక్త మహారాష్ట్ర సమితి సూచన

బొంబాయి, నవంబర్ 6

గోవాలో తాత్కాలిక స్వతంత్ర ప్రభుత్వం ఏర్పాటు కావాలనీ, ఆ ప్రభుత్వానికి పలంబీదు బలం చేకూర్చాలనీ సంయుక్త మహారాష్ట్ర సమితి ఎన్నికల ప్రణాళికలో సూచించింది. గోవా ప్రాంతం అంతా మహారాష్ట్రంలో అంతర్భాగంగా జేర్చాలనీ గూడా ఆ ప్రణాళికలో సూచించారు.

నూజివీడు, గన్నవరం తాలూకాలలో కమ్యూనిస్టుల వైఖరి

నూజివీడు, నవంబరు 6

జిల్లా కేంద్ర గ్రంథాలయ పాలకవర్గ సభ్యులు ఎన్నికలలో గన్నవరం తాలూకాలో కమ్యూనిస్టులు నూజివీడు తాలూకాలో, ఒక కాంగ్రెసు వర్గమునకు సంబంధించిన వారికి బలం చేకూర్చారు. నూజివీడు తాలూకా కమ్యూనిస్టులు కాంగ్రెసు వర్గంలోని మరికొందరి బలం చేకూర్చి తెలియవచ్చింది. ఈ ఎన్నికలలో ఈ రెండు తాలూకాలోని కమ్యూనిస్టులు పూర్తిగా వ్యతిరేకంగా ఎన్నికలు జరిగినట్లు కొన్నాళ్ళ ఈ విధంగా జరగుట మూలంగా గన్నవరం, నూజివీడు యోజక వర్గాలలో కమ్యూనిస్టు పార్టీ బలం కొంత తగ్గినట్లుగా పరిశీలకులు భావిస్తున్నారు.

రోమ్, నవంబరు 6

ఐక్యరాజ్య సమితి ఆహార వ్యవసాయక సంస్థలో సీరియాకు పునః ప్రవేశం లభించింది.

అణ్వస్త్ర హోమానికి తొలిబలి బ్రిటన్

సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ ప్రకటన

ఫ్లారెన్సు, నవంబరు 6

అణ్వస్త్ర సంగ్రామమే ప్రారంభ మగుచో ఆ మారణ హోమానికి తొలిబలి బ్రిటన్ అవుతుందని సోవియట్ ప్రధాని నికితా క్రుశ్చేవ్ హెచ్చరించారు.

అణ్వస్త్ర పరీక్షల పట్ల ఆ దేశపు ప్రకటనూ పాటిస్తు మేయరు పంపిన తంతికి జవాబుగా సోవియట్ ప్రధాని పైవిధంగా వ్రాశారు.

గత శుక్రవారంనాడు బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోంపా ఒక స్కాట్లాండు పట్టణంలో మాటాడుతూ, రష్యాలోని పెద్దపెద్ద పట్టణాలను నామరూపాలు లేకుండా చేసే శక్తి బ్రిటన్‌కు ఉన్నదని గావించిన ప్రకటనను పురస్కరించుకొని "హోమాలు బ్రిటన్ ఒక చిన్న దీవి" అని వ్యాసవాక్యాన్ని లోకం జ్ఞప్తికి తెచ్చుకొనవలసి వస్తుంది. అమెరికా కేపకాంగ్రెస్ స్థానాలకు అణ్వస్త్ర స్థావరాలు ఉన్న బ్రిటన్ దీవియే అణ్వస్త్ర సంగ్రామానికి తొలిబలి అవుతుందని హెచ్చరించారు.

పోర్చుగల్ ఉమ్మడి మార్కెట్ స్థాపన

ప్రభుత్వంచే శాసనం మంజూరి

లిస్బన్, నవంబరు 5

పోర్చుగీసు ఉమ్మడిమార్కెట్ స్థాపనకు వీలుకల్పిస్తూ శాసనమొకటి పోర్చుగీసు ప్రభుత్వం నేడు జారీచేసింది. ఇందువలన పక్కలలో పోర్చుగల్ దేశమధ్య పోర్చుగల్ పరపల మధ్య ఉండు జనవరి 1 నుంచి అన్నిటాంపు అవరోధాలనూ తొలగించివేయాలని కోరుచున్నది.

తేజ్‌పూర్‌లో భూకంపం

తేజ్‌పూర్, నవంబరు 6

తేజ్‌పూర్‌లో నేడు పన్నెండు గంటలో రెండుసార్లు భూకంపం సంభవించి ప్రజలను గగ్గోలు పెట్టింది.

ఉదయం రెండు గంటలకొకటి సారి, మధ్యాహ్నం 2 గంటలకొకసారి భూమి కంపించింది. కొద్ది క్షణాలు మాత్రమే ఇవి జరిగింది. ఆస్తి నష్టం కాని, ప్రాణనష్టం కాని సంభవించలేదు.

రెడ్‌క్రాస్ సంస్థ పేరు మార్పు

పాకిస్తాన్ ప్రభుత్వ నిర్ణయం

లాహోరు, నవంబరు 6

రెడ్‌క్రాస్ సంఘం పేరును "రెడ్‌క్రిసెంట్"గా మార్చడానికి పాకిస్తాన్ నిర్ణయించింది.

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థతోను, జెనీవాలోని రెడ్‌క్రాస్ సంఘంతోను పేరు యీ విషయమై త్వరలోనే చర్చిస్తారు.

బాన్స్‌వాడ

బాన్స్‌వాడ సమితిలోని గ్రామాలన్నీ పంచాయతీరాజ్ ద్వితీయ వార్షికోత్సవాలను జరిపాయి

సమితి అధ్యక్షులు శ్రీ నార్ల లింగయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాలను ప్రారంభించారు.

పాత బాన్స్‌వాడలోని హరిజన వాడలో హరిజన కమ్యూనిటీ హాలుకు జిల్లా పరిషత్తు హరిజన సభ్యుడు శ్రీ కొండా జీ శంకరు స్థానం చేశారు.

ఈ ఉత్సవాల సందర్భంలో ఒక ఊరేగింపు కూడా జరిగింది.

తహశీల్దారు శ్రీ కె. కిషన్ రావు హెడ్‌మాస్టరు శ్రీ శంకర్‌రావు యీ కార్యక్రమాలలో ఉత్సాహంతో పాల్గొన్నారు

సమితి అధ్యక్షులు శ్రీ లింగయ్య గున, శ్రీ కె. నిజామొద్దీన్, సమితి విస్తరణాధికారి శ్రీ వి. యస్. నరసింహారావు తదితరులు సందర్శించారు

ఫ్రెంచివారి భూభాగంలోకి పారిపోతున్న వారిపై తూర్పు బెర్లిన్ పోలీసుల కాల్పులు

బెర్లిన్, నవంబరు 6

నిన్న తూర్పు బెర్లిన్‌లోని ఫ్రెంచివారి పరిహద్దులలోకి వెళ్ళడానికి ప్రయత్నించిన 30 మందిపైన యాభై రౌండ్ల పోలీసులు నేడు కాల్పులు జరిపారు. ఈ 30 మందిలో స్త్రీలు, పిల్లలు కూడా వున్నారు.

సరిహద్దులకు అటూ వేసినకంచెలోని ఒకే ప్రదేశంగుండా 6 గురు పురుషులు నలుగురు పిల్లలు ప్రవేశించి సరిహద్దు భాగంలోకి సురక్షితంగా పారిపోయారు.

(పి. టి. ఐ.)

టెలివిజన్ గోష్ఠిలో నెహ్రూ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

ఆపవర మన్నారు. అణ్వస్త్ర నిషేధంపై ఒడంబడిక జరిగేదాకా పరీక్షలు కొనసాగాలనటం ప్రమాదకరమన్నారు.

తూర్పు జర్మనీకి స్వయం నిర్ణయాధికార మాత్రం అన్నయిచ్చే జేయుట జరిగితమకు ఎలాంటి ఆక్షేపణ లేదన్నారు.

గోవా సమస్య ప్రసంగంపట్టీలో చాలా స్వల్ప మైనదే అయినా ఆసమస్య భారత ప్రజలకు తలనేవసగాఉంది. జనాన్ని ఉద్రేకపరుస్తున్నదన్నారు.

చైనావారు ఆక్రమించుకొని తిష్ఠవేసి కూచున్న నునిశాల భారతభూభాగాన్ని ఖాళీ చేసేదాకా భారత్-చైనాసంబంధాలలో యేర్పడిన సమస్యనీతి తొలగిపోదని శ్రీ నెహ్రూ తెల్పారు.

సోవియట్ కాపిటలిస్ట్ వలన విధానాలను ఒకేదృక్పథంతో ఇండియాచూడటం లేదేమని ఒక విలేఖరి అడుగగా ప్రపంచ ప్రపంచ సంగ్రామం ఫలితంగా రూపొందిన వలసదేశాలు వలసవిధానం వేరు. ఇది నూతనసమస్యలను తెచ్చిపెడుతోంది యుద్ధం కల్పించిన పరిస్థితిలో ఘర్షణను తెస్తుంది. ఈ సమస్యలను శాంతియుత వాతావరణంలోను యుద్ధంద్వారాను గూడా పరిష్కరించవచ్చును అన్నారు.

కాంగోలో సమితి తీర్మానం అమలు జరిపి తీరాలనీ అది జరుగనంతకాలం యీ నాటి యుద్ధాలు తొలగవన్నారు. ఈ విధి నిర్వహణలో ఐక్యరాజ్యసమితి అవసరమైన సహాయం యెప్పుడూ లభిస్తుం దనుకొనన్నారు.

అమెరికాలో అణ్వస్త్ర పరీక్షల వలన రేడియోధార్మిక వర్షాలను, పసుపుకిడ్డరు పదార్థాలను గురించి నేడు అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనెడీ టెలివిజన్ గోష్ఠిలో దీనికి సంబంధించిన ప్రశ్నలే ఎక్కువగా వచ్చాయి

విలేకరుల ప్రశ్నలకు సమాధానంగా, వృద్ధ పత్రికలలో జవాబు చెబుతూ, భారత ప్రధాని యీ కిందివి పనులు తెల్పారు:

అణ్వస్త్ర పరీక్షలపై మండు మళ్ళీ మారాలోచించి యుద్ధం నిరోధించాలనీ, రష్యా తన రంగంలో స్వయం తో కూడిన ఒప్పందం జరగాలని ఇకనైనా ఎంతత్వరితంగా జరిగితే అంతమంచిదనీ ప్రధాని నెహ్రూ తెల్పారు

మూడేళ్ళ మూంబోరియం కాలంలో రహస్యంగా అణ్వస్త్ర పరీక్షలను రష్యా సన్నాహాలు చేయుచున్నదని ఒక విలేకరి అడుగగా, మారాథోరియం కాలంలో గూడా తనిఖీలు కొనసాగుతున్నాయని అవసరమన్నారు

అణ్వస్త్ర పరీక్షల పునరుద్ధరణ విషయమై ఇటీవల మాస్కోలో క్రుశ్చేవ్‌తో సంప్రదించగా ఆయన పరీక్షలు పునరుద్ధరించవలసివచ్చినందుకు చాలా బాధపడుతూ సోవియట్ దృక్పథాన్ని వివరించారు కాని ఆయనచెప్పిన కారణాలు తనకు సంతృప్తి కలిగించలేదన్నారు ఐతే క్రుశ్చేవ్ గూడా యుద్ధాన్ని కాంక్షించిన దంటే ఒక్క విషయంలో మాత్రం తనకు నమ్మకం కలిగిందన్నారు.

అణ్వస్త్ర పరీక్షల ఒప్పందము దర్పంతో వైఫల్యగూడా పాల్గొనేట్లు చెయ్యాలనీ అంతపెద్ద విశాలదేశాన్ని వదలి ఒప్పందం కుదుర్చుకోవటం తగదనీ మన్నుందు మాతన ప్రమాదాలను దాటివచ్చునని అన్నారు. ఐతే చైనాకు సమితిలో పర్యత్వం కల్పించకుండా ఈ అణ్వస్త్ర నిషేధపర్యత్నాలలో చేర్చటానికి వీలులేదని తెల్పారు

జర్మనీ సమస్యపట్ల ఆధికారాలు, ఆధిపత్యాన్ని గురించి అడుగగా ప్రధానయిలా అన్నారు

"ఏ దేశము లైనా దాని విదేశీసంబంధాలు యుగోళపరిస్థితిపై చాలామటుకు ఆధారపడి వుంటాయి. ఉదాహరణకు ఇతరులకు ఒక సమస్యగా కన్పించిన గోవాసమస్య ఇంకా యాకు అత్యంత ప్రధానం ఆ దృష్టితో చూస్తే స్వదేశీయులలోనే సమతమత మౌతున్న కొత్తగా స్వతంత్ర పొందిన యీ ఆఫ్రికాదేశాలకు యితరసమస్యలు అంతగా పట్టుపోవటం సహజం అన్నారు.

రెడ్డిహాస్టలులో సాహిత్య వారోత్సవం

ప్రముఖుల ప్రసంగాలు

హైదరాబాదు, నవంబరు 6

రెడ్డిహాస్టలులో రెడ్డియువజన సంఘం ఆధ్వర్యాన సాహిత్య వారోత్సవాలు జరిగాయి. డాక్టర్ డి. చెంకటావధాని, డాక్టర్ షహాని డాక్టర్ పి. శ్రీనివాసాచారి, శ్రీమతి శారద, శ్రీమతి యశోదా రెడ్డి మున్నగు ప్రముఖులు వివిధ అంశాలపై ప్రసంగించారు.

తెలుగు సాహిత్యం యొక్క పరిణామాన్ని గురించి డాక్టర్ చెంకటావధాని ప్రసంగించారు.

డాక్టర్ షహాని ఉర్దూ సాహిత్యం 19 వ శతాబ్దిలో ఆంగ్ల సంపర్కంపై వాటి ప్రభావం అన్న అంశంపై డాక్టర్ షహాని విద్యార్థులకు ప్రసంగించారు శ్రీమతి శారద ప్రసంగించారు.

సహేతుకమైన ఆలోచనే మరణం అని డాక్టర్ శ్రీనివాసాచారి అన్నారు

తెలుగు కవుల పొన్నుగ్యాలపై శ్రీమతి యశోదారెడ్డి ప్రసంగించారు.

ఉపన్యాసకులు శ్రీ నాగిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు శ్రీ రఘుపతిరెడ్డి వందన సమర్పణ చేశారు.

అధ్యక్షులు 28 నుంచి నవంబరు 3 వరకు యీ కార్యక్రమాలు జరిగాయి

జాతి విచక్షణపై సమితిలో చర్చ

న్యూయార్క్, నవంబరు 6

ఐక్యరాజ్య సమితి ఏతేతర రాజకీయ సంఘం జాతి విచక్షణ విధానంపై నేడు చర్చను తిరిగి ప్రారంభించింది.

కమ్యూనిస్టు పత్రికల స్వేచ్ఛపై కేంద్ర న్యాయశాఖ మంత్రి వివరణ

కలకత్తా నవంబర్ 6

పత్రికల స్వేచ్ఛ ఒక పౌరుడికున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు కంటె ఎక్కువ కాదు తక్కువ కాదు అని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ కె సేన్ అన్నారు.

భారతీయ జర్నలిస్టుల సదస్సు ఆధ్వర్యంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొనగా శ్రీ సేన్ దేశంలోనున్న పటాటా మినహా పత్రికలకు పేరే పట్టాలేమి లేవన్నారు

పెన్ సభ్యులు అన్న అంశంపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఇలా అన్నారు: ఆ ఉపన్యాసమంతా పత్రికలకు సంబంధించి రూపొందించడమే పెన్‌కు ఎదుర్కొంటున్న సమస్య పత్రికను ఒక వ్యాపారం సంస్థగా భావించడం లాభాలను ఆర్జించడమే లక్ష్యంగా భావించడం మానుకుంటే సమాజ శ్రేయోభివృద్ధికి దగుతుంది. పత్రికల రంగంలో గుత్త పెట్టుబడిదారీ విధాను వ్యాపారం పత్రికల రంగానికి పోవికరం పత్రికల స్వేచ్ఛను హరించివేస్తుంది. ఎటువంటి రకమైన సమాజంలోనైనా ఎగ్జాక్టిప్రాయం మహత్తర శక్తిగా పనిచేస్తుంది

ప్రభుత్వ ప్రాధాన్యం వర్గాభిప్రాయంపై ఆధారపడివున్న ప్రజాస్వామిక వ్యవస్థలో ఈ శక్తి మరింత బలవత్తరంగా పనిచేస్తుంది."

తొంగి చూడకుండా పోలీసు పహారా

కరాచీ, నవంబరు 6

కరాచీ నగరంలో ఇటీవల జరిగిన అల్లర్లు, కాల్పుల సంఘటనలు ఆధారంగా ఈ నగరంలో ఎవరూ తొంగి చూడకుండా పోలీసు పహారా ఏర్పాటు చేయబడింది.

ఇంజనీర్ల సంఘ వార్షిక సమావేశం

హైదరాబాద్, నవంబరు 6

నగర ఇంజనీర్ల సంఘ వార్షిక సమావేశం ఈ నెల 11, 12 తేదీలలో నారాయణ గూడాలోని పి ఎమ్. సి ఎల్ లో జరుగుతుంది.

సంఘ అధ్యక్షుడు "కాజువల్" నెలపై ప్రసంగించి కిటికీ చేయడం ప్రభుత్వం పరిశీలించింది.

ఫ్రెంచి టెలివిజన్‌లో స్టాలిన్ సోదరుని ప్రకటన

పారిస్, నవంబరు 5

రష్యా మాజీ ప్రధాని జోసెఫ్ స్టాలిన్ సోదరుడు ఫ్రెంచి టెలివిజన్‌లో నేడొక ఆత్మాత్మకమైన ప్రకటన చేశారు.

ఆయన ఇలా అన్నారు: నా సోదరుడు స్టాలిన్ అనే పేరుమీదుగా ఉరితీతకుదాయ్యుడై వుండకపోయినట్లయితే అయినా ఆయనలో ఎంతో మానవత వుండేది. గాయపడిన పక్షులను చూసి ఎంతో కలతచెందేవారు.

స్టాలిన్ సోదరుడు 1908 నుంచీ పారిస్‌లో వుంటున్నారు.

అయితే ఆయన పిడికిలిలోనే విమానం ఏర్పరచుకొని రష్యాకు తిరిగి వెళ్ళకుండా వుండడానికిగల కారణాలను మాత్రం వెల్లడించలేదు.

స్టాలిన్ సోదరుని పేరునుకాని లేదా ప్రస్తుత వృత్తినికాని వెల్లడించడానికి టెలివిజన్ సంస్థవారు నిరాకరించారు

ప్రజాసోషలిస్టుపార్టీ ఎన్నికల కార్యక్రమం

పట్టాలనుపిళ్లే అధ్యక్షతను ఉపసంఘం ఏర్పాటు

త్రివేంద్రం, నవంబరు 6

పార్లమెంటరీ ఎన్నికలలో ప్రజాసోషలిస్టుపార్టీ అనుసరించ దలచిన కార్యక్రమాన్ని నిర్ణయించేందుకు ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గం 8 మంది సభ్యులతో ఒక ఉప సంఘాన్ని నియమించింది.

ఈ ఉప సంఘానికి శ్రీ పట్టంతానుపిళ్లే అధ్యక్షుడుగా ఉంటారు.

పరిశీలన లోక సభకున్న 18 స్థానాలలో ప్రజాసోషలిస్టులు 4 స్థానాలకు పోటీ చేస్తున్నారు.

పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా కాసర్గోడ్ నుంచి పి. యస్. పి. సభ్యులు జిల్లా కార్యదర్శులు పార్టీ వర్కింగ్ కమిటీ సంఘ సభ్యులు యీ సమావేశానికి హాజరైనారు.

బీహార్ కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు

—:(o):—

ఎన్నికల సంఘంలో బహుకొద్ది సీట్ల విషయంలోనే ఏకాభిప్రాయం

పాట్నా, నవంబరు 6

బీహార్ కాంగ్రెస్‌లో తలెత్తిన వర్గ విభేదాలు ఎన్నికల సంఘంలో ప్రస్ఫుటమైనాయి

లోక్‌సభ స్థానాలు 53 కు 11 సీట్ల విషయంలోనే ఏకాభిప్రాయం కుదిరింది. అసెంబ్లీలో 318 సీట్ల విషయంలోనూ 93 సీట్ల విషయంలోనే ఏకాభిప్రాయం కుదిరింది 217 సీట్ల విషయంలో రెండు తాలూకాలు తయారైనాయి. మిగతా 8 సీటుకు అభ్యర్థులను నిర్ణయించవలసి యున్నది

లోక్‌సభ సీట్ల విషయం కేంద్ర ఉపమంత్రులు శ్రీమతి తారకేశ్వరి సిన్హా, శ్రీ కేశవ్ యాదవ్ మధ్య విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు. జగజీవన్‌రామ్ సత్యనారాయణ సింగ్ దామోదర్ సింగ్ విషయమై కమిటీలో ఏకాభిప్రాయం కుదిరింది. పరిశీలనలో యీ తారతమ్యాలను కేంద్రానికి పంపనున్నట్లు ప్రదేశ్ చైర్మన్ శ్రీ అన్సారీ తెల్పారు.

హైదరాబాదు, నవంబరు 6

ప్రేమ్ పురాణిక్ రాకొమారుడు రేపు నగరానికి వస్తారు. ఈనెల 8వ తేది మధ్యాహ్నం 3-30 గంటలకు ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశంలోనూ సాయంత్రం 5 గంటలకు ఇంజనీరింగు కళాశాలలోనూ ప్రసంగిస్తారు.

శ్రీ లీలా భవన్

వెజిటేరియన్ బోర్డింగ్, లాడ్జింగ్ అండ్ రెస్టారెంట్

బైబిల్ హౌస్ ఎదుట

రామ్ గోపాల్ రోడ్, సికిందరాబాద్

వారు తమ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కాతాదార్లకు

దీపావళి సందర్భంగా హృదయపూర్వకంగా శుభాకాంక్షలు అందజేస్తున్నారు.

ఫోన్ : 72597 తంతి : COMFORT

తాజ్ మహల్ గ్రూప్ ఆఫ్ హోటల్స్

సికిందరాబాద్ — హైదరాబాద్

దీపావళి పండుగ

సందర్భంగా తమ పోషకులకు, అభిమానులకు,

కాతాదార్లకు, మిత్రులకు హృదయపూర్వకంగా

అభినందనలు అందజేస్తున్నారు.

ఎడ్వాన్స్ బుకింగుకు కూడా విపరీతంగా రద్దీగా ఉంటోంది.

త్వరపడనిదే మీకు సీటు రాకపోవచ్చు.

నవంబరు 10వ తేదీన విడుదల

యునైటెడ్ ఆర్టిస్ట్స్ ఫిల్మ్స్ వారి

గంగా జమున

టెక్నికలర్ లో

సంగీతం : నౌషాద్ దర్శకత్వం : నితిన్ బోస్

దిలీప్‌కుమార్, వైజయంతిమాల, నాసిర్ ఖాన్.

ప్యాలెస్ ప్యారడైజ్ కమల్

హైదరాబాద్ సికిందరాబాద్ హైదరాబాద్

అన్ని థియేటర్లలో నవంబరు 10, 11, 12 తేదీలలో 4 ఆటలు :

12-15, 3-15, 6-30, 9-45. 13వ తేదీ నుంచి ప్రతిరోజూ మ్యాటినీ గలదు

అడ్వాన్స్ బుకింగు సమయాలు : ఉదయం 10-00 నుంచి 1-00 వరకు తిరిగి మామూలు ఆటల సమయాలలోను గలదు.

సంగీత ఫిల్మ్స్, 153-రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్.

Printed by K. R. Pattabiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E., Editor: Gora Sastri.